




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 244 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 10 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 244 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 10 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## “దేశమే ప్రథమం” నినాదంతో సమైక్యంగా ఉండాలి



- భారత్-పాక్ కాల్పుల విరమణపై సీఎం చంద్రబాబు ఏమన్నారంటే...!
- రాజ్‌భవన్‌లో గవర్నర్ ఆధ్వర్యంలో సర్వమత సమ్మేళనం
- భారత్-పాక్ కాల్పుల విరమణను స్వాగతించిన సీఎం చంద్రబాబు
- ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు సంపూర్ణ మద్దతు
- దేశ సమగ్రత విషయంలో కేంద్రానికి అండగా ఉంటామని స్పష్టీకరణ

వివరాలు 2లో..



# భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ

## అధికారంగా ప్రకటించిన భారత్

- భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం
- స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 5 గంటల నుంచి అమలు
- భూమి, గగనతలం, సముద్ర మార్గాల్లో కాల్పులు, సైనిక చర్యల నిలిపివేత
- ఇరు దేశాల డీజీఎంఓల మధ్య కుదిరిన అంగీకారం
- మే 12న మరోసారి చర్చలు జరిపే అవకాశం

పెన్ పవర్ డెస్క్:గత కొన్ని రోజులుగా తీవ్ర ఉద్రిక్తతలతో వేడెక్కిపోయిన వాతావరణం చల్లబడేలా అత్యంత కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరినట్లు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అధికారికంగా ప్రకటించారు. ఈ ఒప్పందం తక్షణమే అమల్లోకి రానుండటం సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుత వాతావరణానికి దోహదపడుతుందని భావిస్తున్నారు. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5 గంటల నుంచి భూమి, గగనతలం మరియు సముద్ర మార్గాల్లో అన్ని రకాల కాల్పులు, సైనిక కార్యకలాపాలను నిలిపివేయాలని ఇరు దేశాలు అంగీకరించినట్లు విక్రమ్ మిస్రీ వెల్లడించారు. ఈ మేరకు పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) ఈ మధ్యాహ్నం

డీజీఎంఓతో ఫోన్‌లో సంభాషించారని, ఈ సంభాషణలోనే ఇరుపక్షాలు ఈ నిర్ణయానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. అంతకుముందు, అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన బృందం సుదీర్ఘ చర్చల అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య 'సంపూర్ణ మరియు తక్షణ కాల్పుల విరమణ'కు మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు. ఈ ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే న్యూఢిల్లీ నుంచి అధికారిక ప్రకటన వెలువడటం గమనార్హం. అటు, పాక్ నుంచి అందించిన సమాచారం ప్రకారం, ఈ కాల్పుల విరమణ ఒప్పందం తక్షణమే అమల్లోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఇరు దేశాల

సైనిక ఉన్నతాధికారులు మే 12వ తేదీన మరోసారి చర్చలు జరపనున్నారని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. ఈ చర్చల్లో సరిహద్దుల్లో శాంతిభద్రతల పరిరక్షణ, భవిష్యత్ కార్యాచరణపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ కాల్పుల విరమణ నిర్ణయం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించి, శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పడంలో కీలక ముందడుగుగా అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

### ఉగ్రవాదులు ఒక్కడిని టచ్ చేసినా..

## ప్రతిసారీ యుద్ధమే చేస్తాం

### పాకిస్తాన్‌కు మోదీ వార్నింగ్



పెన్ పవర్ డెస్క్:పాకిస్తాన్‌కు ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. భవిష్యత్తులో భారత్ కు వ్యతిరేకంగా జరిగే ఏ టెర్రరిస్టు అటాక్ అయినా యుద్ధంగానే భావిస్తాం.. భారత్ పౌరులను ఏ ఒక్కరిని టచ్ చేసినా.. ప్రతీసారీ యుద్ధమే చేస్తామని ప్రధాని మోదీ పాక్ కు హెచ్చరికలు జారీ చేశారు.

వివరాలు 2లో..

## ఉగ్రవాదంపై భారత్ వైఖరి మారదు

- ఉగ్రవాదంపై భారత్ దృఢమైన, రాజీలేని వైఖరి
- భవిష్యత్తులోనూ ఇదే వైఖరి కొనసాగింపు
- కాల్పుల విరమణ, సైనిక చర్యల నిలుపుదలపై భారత్-పాక్ మధ్య అవగాహన
- కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ప్రకటన



పెన్ పవర్ డెస్క్:ఉగ్రవాదం విషయంలో భారత్ ఎల్లప్పుడూ దృఢమైన, రాజీలేని వైఖరిని అవలంబిస్తోందని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని దాని అన్ని రూపాల్లోనూ భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, భవిష్యత్తులో కూడా ఇదే విధానాన్ని కొనసాగి స్తుందని ఆయన తెలిపారు. మరో కీలక పరిణామంగా,

వివరాలు 2లో..

## మన ఎస్-400, బ్రహ్మోస్ మిస్సైల్ స్థావరాలకు ఎలాంటి నష్టం కలగలేదు

- పాకిస్థాన్ తప్పుడు ప్రచారాన్ని బహిర్గతం చేసిన భారత విదేశాంగ శాఖ
- వైమానిక స్థావరాలు, ఆయుధాగారాలకు నష్టంపై పాక్ వాదనలు అసత్యం అని వెల్లడి
- మీడియాకు వివరాలు తెలిపిన కల్నల్ సోఫియా ఖురేషి




పెన్ పవర్ డెస్క్:భారత సైన్యానికి తీవ్ర నష్టం వాటిల్లిందంటూ పాకిస్థాన్ సాగిస్తున్న దుష్ప్రచారాన్ని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. తమ ఎస్-400, బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థలు ధ్వంసమయ్యాయని, పలు వైమానిక స్థావరాలు, ఆయుధాగారాలపై దాడులు జరిగాయని పాకిస్థాన్ చేస్తున్న వాదనలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేసింది. ఉగ్రవాద శిబిరాలపై భారత్ జరిపిన

వివరాలు 2లో..

### ప్రమాదకరమైన స్థితిలో ఉన్నాం...

## భారత్ ముందు నిలవలేం

### పాక్ క్రికెట్ బోర్డు మాజీ ఛైర్మన్ ఆవేదన



- పాక్, ఆర్థికంగా, అంతర్జాతీయంగా బలహీనపడిందన్న నజామ్ సేథీ
- అమెరికా సహకరించడం లేదని వ్యాఖ్య
- ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్ లతో సంబంధాలు క్షీణించాయన్న సేథీ
- అరబ్ ప్రపంచం మొత్తం భారత్ కు మద్దతుగా ఉందని వ్యాఖ్య
- భారత్ కు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందన్న పీసీబీ మాజీ ఛైర్మన్

వివరాలు 2లో..

## చల్లని కబురు చెప్పిన ఐఎండీ...

### ఈ ఏడాది ముందే నైరుతి రుతుపవనాలు...

### మే 27 నాటికే కేరళ రాక



- సాధారణం కన్నా 5 రోజులు ముందుగా రుతుపవనాల ఆగమనం
- ఖరీఫ్ పంటల సాగుకు రైతులకు అనుకూలం
- భారత వాతావరణ విభాగం (ఐఎండీ) వెల్లడి
- ఈ ఏడాది దేశంలో సాధారణం కన్నా అధిక వర్షపాతం అంచనా

పెన్ పవర్ డెస్క్: దేశ ప్రజలు, ముఖ్యంగా రైతులు ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది కేరళ తీరాన్ని కా స్త ముందుగానే పలకరించ నున్నాయి. సాధార ణం గా జూన్ 1న ప్రవేశించే రుతుపవనాలు,

వివరాలు 2లో..

## నీ అబద్ధం తాత్కాలికం... మా నిజం శాశ్వతం

- జగన్ పాలనలో ప్రజలు గాలికొదిలేశారన్న లోకేశ్
- నా సొంత నిధులతో మంగళగిరికి సాయం చేశానని వెల్లడి
- సొంత డబ్బు కాబట్టే పసుపు రంగు మిషన్లు ఇచ్చానని వివరణ
- ప్రజాధనంతో పథకాలకు పార్టీ రంగులు వేయలేదని స్పష్టీకరణ

వివరాలు 2లో..



## అయ్యా... మీరు పాకిస్థాన్ కు వెళ్లిపోండి

### సీపీఐ నారాయణపై సోము వీర్రాజు ఫైర్

- పాకిస్థాన్ ప్రజలపై యుద్ధం వద్దన్న నారాయణ
- తీవ్రంగా స్పందించిన బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు
- నారాయణను సీపీఐ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్

వివరాలు 2లో..



## మాజీమంత్రి విడదల రజిని ప్రధాన అనుచరుడు శ్రీకాంత్ రెడ్డి అరెస్టు



పెన్ పవర్ డెస్క్:ఇప్పటికే వరుస కేసులను ఎదుర్కొం టున్న మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత విడదల రజనికి తాజాగా మరో షాక్ తగిలింది. ఆమె ప్రధాన అనుచరు డు శ్రీకాంత్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమె కారు ఆపి, శ్రీకాంత్ రెడ్డిని అరెస్ట్ చేశారు. మాజీ మంత్రి కారులో ఉన్న శ్రీకాంత్‌ను తీసుకెళ్లడానికి పోలీసులు యత్నించారు. దీంతో పోలీసులకు విడదల రజనికి తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అసలు ఏ కేసులో అరెస్టు చేస్తున్నారో చెప్పాలని ఆమె పోలీసులను కోరారు. దాంతో మీ పైన కూడా కేసు పెడతానంటూ పోలీసు అధికారి ఆమెను హెచ్చరించిన వీడియో వైరల్

వివరాలు 2లో..

## అధికారికంగా బిచ్చగాళ్లయ్యారు... పాక్ పై ఒవైసీ ఘాటు వ్యాఖ్యలు

- పాకిస్థాన్ ఇప్పుడు అధికారికంగా బిచ్చగాడి దేశం: ఒవైసీ
- ఐఎంఎఫ్ ఒక బిలియన్ డాలర్ల రుణం ఇవ్వడాన్ని తప్పుబట్టిన ఒవైసీ
- పాకిస్థాన్‌ను అణు నిరాయుధీకరణ చేయాలని ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి
- భారత్‌లో హిందూ-ముస్లింల మధ్య ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకే పాక్ యత్నం
- పార్టీ విభేదాలు పక్కనపెట్టి సైన్యానికి మద్దతు ఇవ్వాలని పిలుపు

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

### జగనూ.. కేసీఆర్ తో పోటీ పెట్టుకుంటే ఎలా? ఆయన బలం ఏంటి నీ బలగం ఎక్కడ?

వైఎస్ జగన్ రాజకీయాలను ఇంకా సీరియస్ గా తీసుకోవడం లేదు. పొరుగు రాష్ట్రానికి చెందిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో ఆయన పోటీ పడుతున్నారు. కేసీఆర్ కు కుమారుడు కేటీఆర్, కుమార్తె కవిత, అల్లుడు హరీశ్ రావులు ఉన్నారు. కానీ జగన్ కు దగ్గర వాళు ఎవరూ లేరు. ఎవరూ అధికార పార్టీపై విరుచుకుపడే అవకాశం కనిపించడం లేదు. బంధువులందరూ దాదాపుగా దూరమయ్యారు. అదే సమయంలో నేతలు కూడా వరస అరెస్ట్ లతో బయటకు రావడానికి కూడా భయపడిపోతున్నారు. ఈ సమయంలో జగన్ తప్ప మరొకరు ఎవరూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడేందుకు అవకాశం లేదు. కానీ జగన్ నెలలో రెండు రోజులు ఏపీలో ఉంటే మిగిలిన రోజులు కర్ణాటకలో కాలం వెళ్లదీస్తున్నారు.

**కేసీఆర్ కు అండగా...**

కేసీఆర్ కు అంటే బలమైన నేతల మద్దతు ఉంది. ఆయన బయటకు వచ్చినా, ఫాం హౌస్ కు పరిమితమయినా పెద్దగా నష్టం వాటిల్లదు. ఎందుకంటే ప్రతి రోజూకేటీఆర్, హరీశ్ రావు, కవితలతో పాటు నేతలు కూడా బయటకు వచ్చి తెలంగాణలోని అధికార కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడుతున్నారు. అందువల్ల కేసీఆర్ ఫాం హౌస్ లో ఉన్నా, లేక బయటకు రాకపోయినా పెద్దగా రాజకీయంగా నష్టమేమీ ఉండదు. వారే పార్టీని ముందుండి నడిపిస్తున్నారు. కేసీఆర్ కేవలం డైరెక్షన్ ఇస్తే సరిపోతుంది. క్యాడర్ లో భరోసా నింపేందుకు వారు చాలు. అందుకే కేసీఆర్ దాదాపు రెండేళ్ల నుంచి బయటకు రాకుండా బిందాస్ గా ఉన్నప్పటికీ పార్టీని గాడితప్పనివ్వకుండా కంట్రోల్ చేయగలగుతున్నారు.

**అందరూ దూరం కావడంతో...**

కానీ జగన్ విషయంలో అది పూర్తిగా రివర్స్. తల్లి...చెల్లి దూరమయ్యారు. సతీమణి భారతి రాజకీయాలకు దూరంగా ఉంటారు. ఇక సన్నిహితులైన విజయసాయిరెడ్డి, బాలినేని శ్రీనివాసులు రెడ్డి లాంటి వాళ్లు పార్టీని వీడివెళ్లిపోయారు. ఇక లింగు లింగు మంటూమిగిలింది వైవీ సుబ్బారెడ్డి ఒక్కడే. ఇక పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో పాటు సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి వాళ్లు కూడా బయటకు వచ్చి విమర్శలు చేసే పరిస్థితి కనిపించడం లేదు. వాళ్లే పీకల్లోతు కష్టాల్లో చిక్కుకున్నారు. వారి సమస్యలు వారికి ఉన్నాయి. ఈ నేపథ్యంలో పార్టీ క్యాడర్ కు భరోసా ఇచ్చేందుకు వచ్చే సాహసం ఎవరు చేయలేకపోతున్నారు. ఎక్కడకక్కడ నేతలు బయటకు రావాలన్నా కేసులు భయపెడుతున్నాయి.

**క్యాడర్ లో భరోసా నింపాలంటే...?**

ఈ నేపథ్యంలో జగన్ మాత్రమే బయటకు రావాల్సి ఉంది. జగన్ బయటకు వచ్చి క్యాడర్ తో మమేకం అయితే తప్ప పరిస్థితుల్లో మార్పు రాదని అంటున్నారు. అంతే తప్ప ఎప్పుడో వచ్చి తాను తిరిగి ఫ్యాన్ ను గిరాగిరా తిప్పేస్తానని భావిస్తుంటే అది అత్యాశే అవుతుంది. ఎందుకంటే అప్పటికే పార్టీ క్యాడర్ కకావికలం అయిపోతుంది. ఇప్పటికే చాలా నియోజకవర్గాల్లో కార్యకర్తలు నిరాసతతో ఉన్నారు. నిరాసక్తతతో తమ పని తాము చేసుకుని వెళు తున్నారు తప్ప పార్టీని గురించి పట్టించుకోవడం లేదు.తమకు కష్టమొచ్చినా ఆదుకుంటామని ధైర్యం చెప్పే నాథుడు లేకపోవడంతోనే క్యాడర్ లో ఒకరకమైన నిస్తేజం ఆవరించింది. మరి జగన్ ఇప్పటికైనా యాక్టివ్ అవుతారా? లేదా? అన్నది చూడాలి.

# మన ఎస్-400, బ్రహ్మోస్ మిస్సైల్ స్థావరాలకు ఎలాంటి నష్టం కలగలేదు

- మొదటి పేజీ తరువాయి

దాడుల అనంతరం ఇరు దేశాల మధ్య కాల్పులు, సైనిక చర్యలను నిలిపివేయాలని ఒప్పందం కుదిరిన నేపథ్యంలో పాకిస్థాన్ ఈ తప్పుడు వార్తలను వ్యాప్తి చేస్తోందని విదేశాంగ శాఖ పేర్కొంది.

ఈ సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ, "పాకిస్థాన్ తమ జేఎఫ్-17 విమానాలతో మా ఎస్-400, బ్రహ్మోస్ క్షిపణి స్థావరాలను ధ్వంసం చేసినట్లు చెప్పుకోవడం పూర్తిగా అవాస్తవం. సిర్సా, జమ్మూ, పఠాన్‌కోట్, భటిండా, నలియా, భుజ్ వంటి మా వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయని వారు చేస్తున్న ప్రచారం కూడా కల్పితమే" అని తెలిపారు. చండీగఢ్, వ్యాస్‌లలోని భారత ఆయుధాగారాలు దెబ్బతిన్నాయన్న పాక్ వాదనలు కూడా పూర్తిగా అబద్ధమని ఆమె కొట్టిపారేశారు.అంతేకాకుండా, భారత సైన్యం మసీదులను ధ్వంసం చేసిందంటూ పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను కల్నల్ ఖురేషి తీవ్రంగా ఖండించారు. "భారత్ ఒక లౌకిక దేశమని, మా సైన్యం రాజ్యాంగ విలువలకు అద్దం పడుతుందని నేను స్పష్టం చేయాలనుకుంటున్నాను" అని ఆమె అన్నారు.

ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ)కు చెందిన ఫ్యాక్ట్ చెక్ విభాగం కూడా భారత సాయుధ బలగాలపై పాకిస్థాన్ చేస్తున్న పలు వాదనలను ఇప్పటికే ఖండించింది.

# "దేశమే ప్రథమం" నినాదంతో సమైక్యంగా ఉండాలి

**పెన్ పవర్ డెస్క్:**భారతదేశం, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడం శుభపరిణామమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా 'దేశమే ప్రథమం' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ దేశాన్ని కాపాడుకోవాలని, సమస్యలు ఎదురైనప్పుడు భారతీయులందరూ సంఘటితంగా నిలవాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన ఉద్ఘాటించారు. ప్రపంచ శాంతికి ఉగ్రవాదం పెను సవాలుగా మారిందని, ఇది దేశంలో అనిశ్చిత పరిస్థితులకు, ఆర్థిక ఇబ్బందులకు కారణమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో నేడు రాజ్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన సర్వమత ప్రార్థనా సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక అంశాలపై ప్రసంగించారు.శనివారం మధ్యాహ్నం 3:30 గంటలకు భారత్, పాకిస్థాన్ దేశాల ఆర్మీ ఉన్నతాధికారులు చర్చించుకుని కాల్పుల విరమణకు నిర్ణయం తీసుకోవడం ఒక సానుకూల పరిణామమని చంద్రబాబు అన్నారు. ఈ ప్రతిపాదన తొలుత పాకిస్థాన్ నుంచి రావడం, దానికి భారత్ అంగీకరించడం గమనార్హమన్నారు. "మన దేశానికి యుద్ధం చేయాలనే ఉద్దేశం లేదు. కానీ ఉగ్రవాదం, తీవ్రవాదంపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది," అని ఆయన తెలిపారు. ఇరు దేశాల ప్రతినిధులు 12వ తేదీన పరిస్థితిని సమీక్షించుకుంటారని వెల్లడించారు. ఉద్రిక్తతల కారణంగా నష్టపోయిన వారందరికీ సంతాపం తెలుపుతూ ఒక తీర్మానం చేయాలని సూచించారు.

"దేశ సమగ్రత పరిరక్షణకు ప్రధానమంత్రి, కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి, ఆంధ్రప్రదేశ్ ప్రజలు సంపూర్ణంగా అండగా ఉంటారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు అందరూ మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉగ్రవాదంపై మన దేశం చేస్తున్న పోరాటానికి అందరూ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. పహల్గామ్ ఘటన అనంతరం సరిహద్దుల్లో ఐదారు రోజులుగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల్లో మన త్రివిధ దళాలు వీరోచితంగా పోరాడాయని కొనియాడారు. ఈ పోరాటంలో కొందరు సైనికులు, పౌరులు ప్రాణాలు కోల్పోయారని, వారిలో మన రాష్ట్రానికి చెందిన వీర సైనికుడు మురళీ నాయక్ కూడా ఉన్నారని గుర్తుచేశారు. 25 ఏళ్ల వయసులోనే దేశ రక్షణ కోసం, తన దేహంపై జాతీయ జెండా కప్పుకుని వీరమరణం పొందుతానని చెప్పి, పాకిస్థాన్‌తో జరిగిన పోరులో మురళీనాయక్ అసువులు బాశారని ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు.ఇతర దేశాలను దెబ్బతీయాలనే ఆలోచన భారతదేశానికి లేదని, అయితే మన సార్వభౌమత్వానికి భంగం వాటిల్లితే మాత్రం తీవ్రంగా ప్రతిఘటిస్తామని సీఎం స్పష్టం చేశారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే తీవ్రవాదాన్ని, ఉగ్రవాదాన్ని ఎన్నటికీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. దేశంలోని ప్రతి కులం, ప్రాంతం, మతం దేశం కోసం పనిచేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, విభిన్న సిద్ధాంతాలు ఉండవచ్చని, కానీ రాష్ట్ర, దేశ భవిష్యత్తు దృష్ట్యా ఎప్పుడూ వెనుకంజ వేయలేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మత విద్వేషాలకు తావులేదని, అందుకే అన్ని మతాల ప్రతినిధులతో కలిసి ఈ సమావేశం ఏర్పాటు చేశామని వివరించారు. దేశ రక్షణలో ప్రాణాలర్పించిన సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ, భారతదేశం చేస్తున్న పోరాటానికి సంఘీభావం ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. సరిహద్దు రాష్ట్రాల్లో ప్రజలు బాంబుల మోతతో తీవ్ర ఇబ్బందులు పడ్డారని, విద్యార్థులు స్వస్థలాలకు తిరిగి వచ్చారని గుర్తుచేశారు.

## చల్లని కబురు చెప్పిన ఐఎండీ... ఈ ఏడాది ముందే నైరుతి రుతుపవనాలు... మే 27 నాటికే కేరళ రాక

- మొదటి పేజీ తరువాయి

ఈసారి మే 27వ తేదీనే కేరళను తాకే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) శనివారం ఒక ప్రకటనలో తెలియజేసింది. ఇది సాధారణ తేదీ కన్నా ఐదు రోజులు ముందు కావడం గమనార్హం.రుతుపవనాల ముందస్తు ఆగమనం ఖరీఫ్ పంటల సాగు పనులను త్వరగా ప్రారంభించేందుకు రైతులకు ఎంతగానో ఉపకరిస్తుంది. ఈ అంచనాతో రైతులు వ్యవసాయ పనులకు సన్నద్ధం కావడానికి వీలు కలుగుతుంది. భారత ప్రధాన భూభాగంలోకి రుతుపవనాల ప్రవేశానికి కేరళ ఆరంభమే ఒక ముఖ్యమైన సూచికగా పరిగణిస్తారు. వేడి, పొడి వాతావరణం నుంచి వర్షాకాలంలోకి మారడాన్ని ఇది సూచిస్తుంది. పైగా భారత్ కు అత్యధిక వర్షతాపాన్ని అందించేది నైరుతి రుతుపవనాలే.

"ఈ సంవత్సరం, నైరుతి రుతుపవనాలు మే 27న కేరళలో ప్రవేశించే అవకాశం ఉంది. మా నమూనా అంచనాలో అటూఇటూగా 4 రోజుల వ్యత్యాసం ఉండవచ్చు" అని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కేరళలో రుతుపవనాల ప్రవేశ తేదీని అంచనా వేయడానికి ఐఎండీ ఆరు రకాల సూచికలను ఉపయోగిస్తుంది. సాధారణంగా నైరుతి రుతుపవనాలు జూన్ 1న కేరళలో ప్రవేశించి, సుమారు ఏడు రోజుల ప్రామాణిక వ్యత్యాసంతో జూలై 8 నాటికి దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి.2005 నుంచి కేరళలో రుతుపవనాల ప్రవేశ తేదీపై ఐఎండీ కార్యాచరణ అంచనాలను జారీ చేస్తోంది. ఇందుకోసం దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యాధునిక స్టాటిస్టికల్ నమూనాను ఉపయోగిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ నమూనాలో అటూఇటూగా 4 రోజుల దోషానికి అవకాశం ఉంటుంది. గత 20 సంవత్సరాల (2005-2024) గణాంకాలను పరిశీలిస్తే, 2015 మినహా మిగిలిన అన్ని సంవత్సరాల్లోనూ ఐఎండీ అంచనాలు దాదాపుగా సరైనవేనని తేలింది. 2015లో మాత్రం అంచనా వేసిన తేదీ (మే 30) కన్నా వాస్తవ ప్రవేశం (జూన్ 5) నాలుగు రోజుల పరిమితిని దాటింది.

ఐఎండీ తన నమూనాలలో ఉపయోగించే ఆరు ప్రధాన సూచికలలో వాయువ్య భారతదేశంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు, దక్షిణ ద్వీపకల్పంలో రుతుపవనాలకు ముందు కురిసే వర్షపాతం, ఉపఉష్ణమండల వాయువ్య పసిఫిక్ మహాసముద్రంపై సగటు సముద్ర మట్ట పీడనం, దక్షిణ చైనా సముద్రంపై అవుట్‌గోయింగ్ లాంగ్‌వేవ్ రేడియేషన్ (%ూా=%), ఈశాన్య హిందూ మహాసముద్రంలో దిగువ ట్రోపోస్ఫిరిక్ జోనల్ గాలి, మరియు ఇండోనేషియా ప్రాంతంలో ఎగువ ట్రోపోస్ఫిరిక్ జోనల్ గాలి వంటివి ఉన్నాయి.కాగా, ఈ ఏడాది (జూన్-సెప్టెంబర్) వర్షాకాలంలో దేశవ్యాప్తంగా 'సాధారణం కంటే ఎక్కువ' వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ గత నెలలోనే అంచనా వేసిన విషయం తెలిసిందే. ఇది రైతులకు మరింత ఊరటనిచ్చే అంశం.

# నీ అబద్ధం తాత్కాలికం... మా నిజం శాశ్వతం

**పెన్ పవర్ డెస్క్:**వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రజలను గాలికి వదిలేసి, ప్రజాధనాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా కూడా లేని సమయంలోనే, మంగళగిరి నియోజకవర్గ ప్రజల పట్ల తన బాధ్యతను గుర్తించి, వారి స్వయం ఉపాధికి చేయూతనందించేందుకు వ్యక్తిగత నిధులను వెచ్చించానని లోకేశ్ తెలిపారు. కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ అండగా నిలిచానని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తమపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ లోకేశ్ ఈ సందర్భంగా మండిపడ్డారు."జగన్ గారూ మీరు అధికారంలో ఉన్న ఐదేళ్లూ ప్రజలని గాలికి వదిలేసి, జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. అప్పుడు నేను ఎమ్మెల్యేనీ కూడా కాను. ప్రజల కోసమే పుట్టిన తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, నా మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు స్వయం ఉపాధికి చేయూతనందించాలని నిర్ణయించుకున్నాను. మహిళలు, చేనేతలు, స్వర్ణకారులు, చిరువ్యాపారులకు అవసరమైన సామాగ్రి, ఆర్థిక సాయంతో చేయూతనందించాను. వీటన్నింటికీ నా సొంత నిధులు వెచ్చించాను. కుల, మత అంతరాలు పాటించకుండా... తమ కాళ్లపై తాము నిలబడాలనుకునే మహిళామణులు వేలాదిమందికి స్త్రీశక్తి పేరుతో ఉచితంగా శిక్షణ ఇచ్చి, ట్రైనింగ్ పూర్తయ్యాక సర్టిఫికెట్లు, ఉచితంగా టైలరింగ్ మిషన్, మెటీరియల్ అందజేశాను. మంగళగిరి స్త్రీ శక్తి కేంద్రం 2022 జూన్20 ప్రారంభించాం. ఈ కేంద్రం ఇప్పటివరకూ 43 బ్యాచ్ లలో 2226 మంది శిక్షణ పూర్తిచేసుకోగా, వీరందరికీ మిషన్లు అందజేశాం.తాడేపల్లిలో స్త్రీ శక్తి కేంద్రం 2023 ఫిబ్రవరి 1న ప్రారంభమైంది. ఇక్కడ 17 బ్యాచ్ లలో శిక్షణ తీసుకున్న 666 మందికి మిషన్లు ఉచితంగా ఇచ్చాం. దుగ్గిరాలలో 2023 ఏప్రిల్ 10న ఆరంభించిన స్త్రీశక్తి కేంద్రంలో 16 బ్యాచ్ లలో 616 మంది ట్రైనింగ్ పూర్తి చేసుకోగా, వీరందరికీ మిషన్లు పంపిణీ చేశాం. ఇప్పటివరకూ 3508 మందికి శిక్షణ పూర్తిచేసి, ఉచితంగా నాణ్యమైన కుట్టు మిషన్లు అందజేశాం.

ఇవన్నీ నా జేబులోంచి తీసిన డబ్బులు, నా ఖాతాల నుంచి వెచ్చించిన సొమ్ములు కాబట్టే... శుభానికి సంకేతమైన నా పార్టీ పసుపు రంగు మిషన్లు ఇచ్చాను. జనం సొమ్ముతో పెట్టిన పథకాలకు నీలా పార్టీ రంగులు, నీ పేర్లు పెట్టుకోవాలనే యావ మాకు లేదు. నీ అబద్ధం తాత్కాలికం. మా నిజం శాశ్వతం" అంటూ లోకేశ్

## అధికారికంగా బిచ్చగాళ్లయ్యారు... పాక్ పై ఒవైసీ ఘాటు వ్యాఖ్యలు

**పెన్ పవర్ డెస్క్:**ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి, భారత్‌పై దాని దుందుడుకు చర్యల నేపథ్యంలో ఒవైసీ శనివారం ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ, "పాకిస్థాన్ ఇప్పుడు అధికారికంగా ఒక బిచ్చగాడి దేశంగా మారింది" అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) నుంచి పాకిస్థాన్ ఒక బిలియన్ డాలర్ల రుణం కోరడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు.

"గత 75 ఏళ్లుగా ఏం చేశారు, ఈ దుస్థితికి రావడానికి కారణం ఎవరు? అయినా దురదృష్టవశాత్తూ ఐఎంఎఫ్ వారికి రుణం ఇస్తోంది. ఇది అంతర్జాతీయ ద్రవ్య నిధి కాదు, అంతర్జాతీయ మిలిటెంట్ ఫండ్" అని ఒవైసీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "మన భూభాగం, మన సైనికులు, మన ప్రజలపై దాడులు జరుగుతున్నా అమెరికా, జర్మనీ, జపాన్ వంటి దేశాలు దీనికి ఎలా అంగీకరిస్తున్నాయి?" అని ఆయన ప్రశ్నించారు.

పాకిస్థాన్ అంతర్గత వైఫల్యాలను ఎత్తిచూపుతూ, "దేశాన్ని పాలించడం చేతకాదు, ఆర్థిక వ్యవస్థను నడపడం తెలియదు. ఇస్లాం గురించి మాట్లాడటం తప్ప వాళ్ల దగ్గర ఏమీ లేదు. భారత్‌లో హిందూ-ముస్లింల మధ్య ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికే ఈ వ్యూహాలు పన్నుతున్నారు" అని విమర్శించారు. శత్రువుల దాడులను మన సైనికులు ధైర్యంగా తిప్పికొడుతున్నారని ప్రశంసించిన ఒవైసీ, "శ్రీనగర్ వరకు డ్రోన్లు వస్తున్నాయి. మన సైనికులు ఎంత ధైర్యంతో వాటిని ఎదుర్కొంటున్నారో ఊహించలేం. సరిహద్దు ప్రజలు కూడా ధైర్యంగా నిలబడుతున్నారు" అని అన్నారు. ఈ సమయంలో రాజకీయ పార్టీలు విభేదాలు పక్కనపెట్టి దేశం కోసం ఏకం కావాలని పిలుపునిచ్చారు. పాకిస్థాన్ అణు సామర్థ్యం ప్రపంచానికి ప్రమాదకరమని, దాన్ని నిరాయుధీకరించాలని ప్రపంచ దేశాలను కోరారు. "ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలపై దాడి చేసేంత నీచస్థాయికి దిగజారారు. చిన్న చిన్న విభేదాలను పక్కనపెట్టి ధైర్యంగా, ఐక్యంగా స్పందించాలి. వారి పతనం ఎంతో దూరంలో లేదు" అని ఒవైసీ పేర్కొన్నారు. దేశ సైన్యానికి అండగా నిలవాలని జాతీయ పార్టీలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఉగ్రవాదంపై భారత్ వైఖరి మారదు

- మొదటి పేజీ తరువాయి

కాల్పుల విరమణతో పాటు సరిహద్దుల్లో సైనిక చర్యలను నిలిపివేసేందుకు భారత్, పాకిస్థాన్ మధ్య ఒక అవగాహన కుదిరిందని మంత్రి జైశంకర్ వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించే దిశగా ఈ ఒప్పందం దోహదపడుతుందని భావిస్తున్నారు. ఈ మేరకు రెండు దేశాలు పరస్పరం అంగీకారానికి వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవగాహన ద్వారా సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుత వాతావరణం నెలకొంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రమాదకరమైన స్థితిలో ఉన్నాం... భారత్ ముందు నిలవలేం

**పెన్ పవర్ డెస్క్:**భారత్ తో పోలిస్తే పాకిస్థాన్ ఆర్థికంగా, అంతర్జాతీయంగా అత్యంత బలహీన స్థితిలో ఉందని, ప్రస్తుత పరిస్థితుల్లో భారత్ ముందు నిలబడలేని దుస్థితి నెలకొందని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) మాజీ ఛైర్మన్ నజామ్ సేథి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడి, ఆపరేషన్ సిందూర్, ఆ తర్వాత మే 9వ తేదీ రాత్రి పాకిస్థాన్ వైపు నుంచి పలు భారత నగరాలపై దాడికి జరిగిన యత్నం, దానిని భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టడం వంటి ఘటనలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో, పాకిస్థాన్‌కు చెందిన ఓ టెలివిజన్ ఛానల్ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొన్న నజామ్ సేథి, పాకిస్థాన్ ప్రస్తుత దుస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

"మన దేశం చాలా బలహీనంగా తయారైంది. మనం ప్రస్తుతం ప్రమాదకరమైన దశలో ఉన్నాం. మన అంతర్గత పరిస్థితులు కూడా దారుణంగా ఉన్నాయి. ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. అమెరికా కూడా మనకు అండగా నిలబడేందుకు నిరాకరిస్తోంది. ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్‌లతో మన సంబంధాలు దెబ్బతిన్నాయి" అని నజామ్ సేథి విశ్లేషించారు.

కార్యక్రమంలో యాంకర్ జోక్యం చేసుకుంటూ, భారత్ లో కూడా అంతర్గత సమస్యలు ఉన్నాయని, బంగ్లాదేశ్‌తో ఆ దేశ సంబంధాలు కూడా దెబ్బతిన్నాయని ప్రస్తావించారు. అయితే, నజామ్ సేథి ఈ వాదనను పూర్తిగా తోసిపుచ్చారు. "భారత్‌తో పోలిస్తే బంగ్లాదేశ్ చాలా చిన్న దేశం. అంతర్జాతీయంగా భారతదేశానికి ఇప్పటికీ మంచి గుర్తింపు ఉంది. కానీ దురదృష్టవశాత్తు మనకు ఆ పరిస్థితి లేదు. ప్రస్తుత తరుణంలో విదేశీ పెట్టుబడులన్నీ భారత్ కే వెళుతున్నాయి. అరబ్ ప్రపంచం మొత్తం భారత్‌కే మద్దతుగా నిలుస్తోంది. సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాలు భారత్‌తో బిలియన్ డాలర్ల కొద్దీ పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. భారతదేశం ఏమాత్రం ఒంటరి కాదు, కానీ పాకిస్థాన్ మాత్రం ఒంటరైపోయింది" అని సేథి అన్నారు.

## మాజీమంత్రి విడదల రజిని ప్రధాన అనుచరుడు శ్రీకాంత్ రెడ్డి అరెస్టు

- మొదటి పేజీ తరువాయి

అవుతోంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఇక, ఇప్పటికే విడదల రజినిపై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. వైసీపీ ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్న సమయంలో స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేశారని ఆమెపై అభియోగాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే విడదల రజినిపై ఏసీబీ కేసు నమోదు చేసింది. ఇదే కేసులో ఆమె మరిది గోపీని గత నెలలో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు.

# అయ్యా... మీరు పాకిస్థాన్ కు వెళ్లిపోండి

**పెన్ పవర్ డెస్క్:**సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ఇటీవల పాకిస్థాన్‌కు సంబంధించి చేసిన కొన్ని వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్రస్థాయిలో స్పందించారు, నారాయణపై ఘాటైన విమర్శలు గుప్పించారు.భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో, "మన యుద్ధం పాకిస్థాన్ ప్రజలతో కాదు, ఉగ్రవాదంతోనే" అని నారాయణ వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌పై భారత్ కాల్పులు జరిపి అక్కడి సాధారణ ప్రజలను ఇబ్బందులకు గురిచేయరాదని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, పాకిస్థాన్‌కు చైనా మద్దతు ఇస్తోందన్నది కేవలం అపోహ మాత్రమేనని అన్నారు. నారాయణ చేసిన ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి ఘటనతో దేశం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయిందని, అలాంటి సమయంలో పాకిస్థాన్‌పై యుద్ధం చేయవద్దని నారాయణ చెప్పడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ద"పాకిస్థాన్ ప్రజలపై నారాయణకు అంత ప్రేమ ఉంటే, ఆయన తన తట్టాబుట్టా సర్దుకుని పాకిస్థాన్‌కే వెళ్లిపోవడం మంచిది" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. దేశానికి వ్యతిరేకంగా మాట్లాడిన నారాయణను సీపీఐ పార్టీ నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.

## ఉగ్రవాదులు ఒక్కడిని టచ్ చేసినా.. ప్రతిసారీ యుద్ధమే చేస్తాం

- మొదటి పేజీ తరువాయి

పాకిస్తాన్ రెండు రోజులుగా భారత్ లోని కీలక ప్రాంతాలు, నగరాలపై డ్రోన్, క్షిపణి దాడులకు ప్రయత్నించిన తర్వాత భారత విదేశాంగ శాఖ పాకిస్తాన్ కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. భారత్,పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఢిల్లీలోని ఆయన నివాసంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (%జణూ%) ,భారత సాయుధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా భవిష్యత్తులో జరిగే ఏ ఉగ్రవాద చర్యనైనా దేశానికి వ్యతిరేకంగా జరిగే యుద్ధ చర్యగా పరిగణించి తగిన విధంగా ప్రతిస్పందించాలని భారత్ నిర్ణయించిందని ప్రభుత్వ ఉన్నతాధికారులు తెలిపారు. భారతదేశం,పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.శనివారం(మే 10) ఉదయం భారత్, పాక్ ఉద్రిక్తతలకు సంబంధించిన అప్డేట్స్ ను భారత విదేశాంగ శాఖ, డిఫెన్స్ అధికారులు ప్రకటిచారు. పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది.. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచే చర్యలు పూనుకుంటోంది.. ప్రతిస్పందనగా భారత్ ధీటైన జవాబు చెబుతోందని భారత్ విదేశాంగ కార్యదర్శి తెలిపారు. పాకిస్తాన్ సైన్యం పశ్చి సరిహద్దులపై నిరంతరం దాడి చేస్తోందని.. భారత్ సైన్యం సమర్థవంతంగా దాడులను ఎదుర్కొందని కల్నల్ సోఫియా ఖురేషి మీడియాలో సమావేశంలో తెలిపారు. గురువారం రాత్రి భారత సైనిక స్థావరాలపై దాడి చేయడానికి పాకిస్తాన్ సైన్యం డ్రోన్లు, పెద్ద పెద్ద ఆయుధాలు, మందుగుండు సామగ్రి యుద్ధ జెట్లను ఉపయోగించిందని ఆమె చెప్పారు.

# 100 కేజీల అక్రమ గంజాయి పట్టివేత



- ఇన్నోవా కారు, ఓ మొబైల్ ఫోన్,1000 రూపాయలు డబ్బులు స్వాధీనం.
- ముంచంగిపుట్టు ఎస్ఐ జే రామకృష్ణ.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 10.** అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో గల బంగారుమెట్ట పంచాయతీ, కుజభంగి జంక్షన్ వద్ద 5 లక్షలు విలువ గల అక్రమ గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ముంచంగిపుట్టు ఎస్ఐ జే రామకృష్ణ తెలిపారు. శనివారం ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. కుజబంగి జంక్షన్ వద్ద శుక్రవారం సాయంత్రం 5 గంటల సమయంలో వాహనాలు తనిఖీ చేసే క్రమంలో ఇన్నోవా కారులో 100 కేజీల అక్రమ గంజాయి పట్టుబడిందని అన్నారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఇన్నోవా కారు, ఓ మొబైల్ ఫోన్, 1000రూపాయలు డబ్బులు స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడ్డ నిందితులు ఒడిస్సా రాష్ట్రా వాసులు ఎ1) రవి మున్నా లాల్ జైస్వాల్, తండ్రీ మున్నాలాల్. ఎ2) స్వప్నిల్ జయప్రకాశ్ రానే, తండ్రి జయప్రకాశ్ రానే. ఎ3) అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కిల్లో లక్ష్మణ్ దాస్, తండ్రి భగత్ రామ్. అనే నిందితులు పట్టుబడగా ఎ4) సీసా బిస్మధ్, తండ్రి జిన్ను. ఎ5) కిల్లో రవికుమార్ పరారీలో ఉన్నారని తెలిపారు. మహారాష్ట్రకు చెందిన ఎమ్ హెచ్ ఓ 02ఏయు 8100 అనే నంబరు గల ఇన్నోవా కారుతో పాటు వియో ఫోన్, 1000 రూపాయల డబ్బులు సీజ్ చేశామని పేర్కొన్నారు. నిందితులను పంచాయతీ కార్యదర్శి సింహాచలం సమక్షంలో కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించమని, పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తిరుపతిరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్ పవర్
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | మన్యం | విజయనగరం | విశాఖపట్నం | అనకాపల్లి | అల్లూరి జిల్లా

# త్రివిధ దళాల విజయాన్ని కాంక్షిస్తూ సర్వ మత ప్రార్థనలు





- పెహల్గామ్ దాడికి వ్యతిరేకంగా ఆపరేషన్ సింధూర్ విజయాన్ని కాంక్షిస్తూ ర్యాలీ నిర్వహించిన:
- ఆరిలోవ బిజెపి మండలం

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం మే10:** పెహల్గామ్ దాడికి వ్యతిరేకంగా భారత్ నిర్వహిస్తున్నటువంటి ఆపరేషన్ సింధూర్ ( యుద్ధం)లొ భారతదేశ త్రివిధ దళాల విజయాన్ని కాంక్షిస్తూ పలు దేవాలయాలు మసీదులలో మరియు చర్చిలలో ప్రార్థన మందిరాల్లో దారిలో బిజెపి మండల సభ్యులు ర్యాలీని నిర్వహించారు అనంతరం ప్రార్థనలు నిర్వహించారు. దుర్గా బజార్ వద్దగల రామాలయం వద్ద భరతమాతకు భారతదేశానికి అర్చన చేసి 108 కొబ్బరి కాయలు కొట్టే పూజ చేశారు. ముందుగా లాస్ట్ బస్టాప్ వద్ద గల మసీదు నందు మొల్ల పాల్గొని భారత్ మాతాకు జై అంటూ నినాదాలు చేస్తూ అమరవీరులకు నివాళులు అర్పిస్తూ దేశ శక్తి మెరుగై విజయం పొందాలని ప్రార్థన చేయడంజరిగింది.. అనంతరం ఆరిలోవ ఆర్ సి ఎం చర్చ్ ఫాదర్ దేశ రక్షణ శక్తి కీ దైవ శక్తి చేకూరే విధంగా ప్రార్థనలు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆరిలోవ మండల బిజెపి అధ్యక్షులుకొండపల్లి సతీష్ బాబు. విశాఖపట్నం జిల్లా బీజేపి మీడియా కన్వీనర్ తిప్పన బోయిన కోటేశ్వరరావు. జిల్లా సెక్రెటరీ చావలి సుబ్బలక్ష్మి. బిజెపి మండల ఉపాధ్యక్షులు పాలకుర్తి మీనా తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, మే 10 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# పంచాయితీ కార్మికుడుకి ఆర్థిక సాయం

**చోడవరం పెన్ పవర్ మే 10:** బుచ్చిపేట మండలం పంచాయతీ కార్మికుడిగా పోలేపల్లి గ్రామానికి చెందిన సీత ఈశ్వర్ రావు గత పది సంవత్సరాల నుంచి పనిచేస్తున్నాడు ప్రమాదవాసత్తు కాలు విరిగిపోవడం వల్ల గ్రామ పంచాయతీ సెక్రెటరీ గాని ఎంపీడీవో ఈవో ఆర్డీవో ఆయనకు ఎటువంటి సాయం చేయడం లేదు పంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్న ఈశ్వర్ రావుకు ప్రభుత్వం నుంచి గాని బుచ్చి పేట మండల అధికారుల నుంచి కానీ ఎటువంటి సహాయం చేయలేదు బుచ్చి పేట మండలంలో పంచాయతీ కార్మికులు అందరూ కలిసి సీత ఈశ్వర్ రావుకు 3000 రూపాయలు ఆర్థిక సాయం ఏపీ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సహాయం చేయడం జరిగింది ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రభుత్వం సీత ఈశ్వరరావు కాలు విరిగిపోయి మంచం మీద ఉంటున్నాడు అని అధికారులు ప్రభుత్వం పట్టించుకోని ఆయనకు న్యాయం చేయాలని సిఐటియు నాయకులు ఎస్వీ నాయుడు ఏపీ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు యేసు రాజు,ముత్యాలు శ్రీను, రాజబాబు మరియమ్మ,అమ్మోజి పంచాయతీ కార్మికుడు ఈశ్వరరావుని కలిసి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది



## వైఎస్ఆర్సీపీ అధ్యక్షులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్

**పెందుర్తి, పెన్ పవర్, మే 10 :** జీవీఎంసీ 95వ వార్డు, వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు రాపర్తి మాధవరావును పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పరామర్శించారు. మెడికవర్ హాస్పిటల్ లో గుండె సంబంధిత సమస్యతో చికిత్స పొందుతున్న వార్డు అధ్యక్షులు రాపర్తిని సీనియర్ నాయకులతో కలిశారు. మాజీ ఎమ్మెల్యే అదీప్ తో పాటు జిల్లా అధికార ప్రతినిధి మనాలత జోబ్ దాస్ (చిన్ని),93వ వార్డు దాసరి సత్తిబాబు, పీతల విష్ణుమూర్తి, వేపాడ శ్రీను తదితరులు ఉన్నారు.



# రైల్వే సమస్యలపై ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ పరిశీలన





**జీవీఎంసీ 56వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే, కలెక్టర్**

**ఎన్ఏడి, పెన్ పవర్, మే 5 :** ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు, జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ మరియు రైల్వే అధికారులతో 56వ వార్డ్, రామ్మూర్తి పంతులుపేట, గవర కంచరపాలెంలో పర్యటించారు. నూతనంగా రాబోయే రైల్వే ట్రాక్స్ ప్రతిపాదనలపై సమీక్షించి, అదేవిధంగా ట్రాక్ ఎక్స్పాన్షన్ ప్రతిపాదనలో ఇల్లు, మరియు రోడ్డు ఏంతవరకు ఎఫెక్ట్ అవుతాయో తెలుసుకొని, వాటికి తగిన చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన వారికి పరిహారం ఏ విధంగా నిర్ణయిస్తారో తెలియజేయాలని అన్నారు. ఎమ్మెల్యేతో పాటు వార్డు కార్పొరేటర్ శరిగడం రాజశేఖర్, మహారాణిపేట, గోపాలపట్నం ఎమ్మార్వోలు, మల్ల శంకర్రావు, కాంద్రేగుల వెంకట్రావు, రాంప్రసాద్, పెంటకోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ పర్యటనలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పశ్చిమ ఎమ్మెల్యే గణబాబును కలిసిన అంతర్జాతీయ బాక్సర్



**గోపాలపట్నం, పెన్ పవర్, మే 10 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం గోపాలపట్నం నందు

ప్రభుత్వ విప్, నియోజకవర్గం ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబుని ఈస్ట్ కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన అంతర్జాతీయ బాక్సర్ ధ్యాంచంద్ అవార్డ్ గ్రహీత ఎన్.ఉష మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు ఉషని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# దేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ





- ఆపరేషన్ సింధుర్ లో భారత సైనికులకు విజయం సాధించాలని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**గాజువాక: పెన్ పవర్ ,మే 10** జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఈరోజు పెళ్లిరోజు జరుపుకుంటున్నాం పెంటకోట రాజు, శ్యామల లక్ష్మి దంపతులు వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింహారావు, గుటురు శంకర్రావు, అడ్డాల హనుమంతరావు పాల్గొన్నారు.ముఖ్య అతిథులు చేతులు మీదుగా అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసి స్వామి వారి దీక్ష చేసినవారికి స్వామివారి విదర్శనం ఉంటుందని అన్నారు. ఈరోజు పాకిస్తాన్ ఇండియా మధ్యన జరుగుతున్న యుద్ధానికి ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని పాకిస్తాన్ తో పోరాడుతున్న త్రివిధ దళాల సైనికులు సురక్షితంగా ఉండాలని అలాగే దేశ సరిహద్దులలో ఉన్న భారతీయులందరూ సుభిక్షంగా ఉండాలని వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు బిజెపి గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు.పర్యాటకలు పై ఉగ్రవాదులు దాడిని వ్యతిరేకిస్తూ భారతదేశం ఉగ్రవాదులపై దాడి చేస్తే పాకిస్తాన్ మాత్రం మన సైనికులు, పౌరులపై దాడి చేస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం చాలా పటిష్టంగా ఉందని, పాకిస్తాన్ ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని క్షమాపణ చెప్పి యుద్ధం విరమించుకోవాలని అన్నారు. భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడు నరేంద్ర మోదీకి మద్దతుగా నిలుస్తున్నామని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో సిహెచ్ కామేశ్వరి,శరగడం సావిత్రమ్మ,నాగమణి, కొవిరి జానకి,లక్ష్మమ్మ, చిట్టెమ, జ్యోతి, హిమజ, ఏం.ఈశ్వరమ్మ ,పద్మ,మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఏకలవ్య కళాశాలలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

జీకే వీధి ఈఎంఆర్ ప్రిన్సిపాల్ ఎంవి రమణారావు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే10:** పాడేరు ఐటీడీఏ పరిధిలోని గూడెం కొత్తవీధి, చింతపల్లి,ముంచంగి పుట్టు, దుంబ్రిగూడ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 11వ తరగతి అడ్మిషన్లకు సంబంధించి అక్కడ చదివే పదవ తరగతి పిల్లల తర్వాత మిగిలిన సీట్ల కోసం ఈనెల 10వ తేదీ నుండి 30వ తేదీ వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని జీకే వీధి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపల్ ఎంవి రమణారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో చేరదలచిన వారు గూడెం కొత్తవీధి, చింతపల్లి,ముంచంగిపుట్టు, దుంబ్రిగూడ కళాశాలలో నేరుగా గాని,లేదా ఐటిడిఏ గురుకుల సెల్ పాడేరులో గాని ఈనెల 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఏడాదికి లక్ష రూపాయలు ఆదాయం ఉన్న విద్యార్థులర్హులన్నారు.

# గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలు

- గురుకుల కళాశాల ప్రిన్సిపల్ వరలక్ష్మి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే10:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో గల గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ వరలక్ష్మి తెలిపారు.ప్రస్తుతానికి బైపిసి 40,ఎంపీసీ 40,సీఈసి40 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ప్రవేశానికి ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో గానీ లేక నేరుగా కళాశాలకు వచ్చి గానీ దరఖాస్తు చేయవచ్చని స్పష్టంచేశారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించిన ప్రిన్సిపల్, సమయానుకూలంగా దరఖాస్తు చేసుకొని ప్రవేశాలు పొందాలన్నారు.

# దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళి కి ఘన నివాళు లర్పించిన టిడిపి అధ్యక్షుడు : పల్లా శ్రీనివాసరావు.




**గాజువాక : పెన్ పవర్ ,మే 10 :** సమరసింధూరంలో పాకిస్తాన్ దాడుల్ని ఎదుర్కొని దేశం కోసం ప్రాణలు తృణపాయంగా అర్పించిన అమరవీరుడు భారతమాత ముద్దుబిడ్డ మురళి నాయక్ చేసిన పోరాటం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రీతిలో మిగిలిపోతుందని గాజువాక శాసనసభ్యుడు , ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కొనియాడారు గాజువాక పార్టీ కార్యాలయంలో మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలు లేసి ఆత్మకు శాంతి చేకురాలని దేవుడిని ప్రార్థిస్తూ మౌనం పాటించి ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ గాజువాక నియోజకవర్గ ఎం వి ఆర్ చౌదరి. గాజువాక నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు తమరి శివప్రసాద్. మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ. గోమాడు వాసు. మొలకపల్లి పెంటయ్య. విందుల రాజు.. చెరుకూరు నాగేశ్వరరావు. ఎండి ముర్తజ స్వర్ణపుడి రాంబాయి .జయలతా సరోజినీ .ఎండి ఆఫీజి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు

# మహిళల ను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం...

- కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి..



**కరుపాం, పెన్ పవర్,మే -10:** కుట్టుమిషన్ శిక్షణతో మహిళలు ఆర్థిక అభివృద్ధి భరోసా ను ఇస్తుందని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద మహిళలకు నిర్వహించినటువంటి టైలరింగ్ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ మహిళల కోసం అనేక రకాల శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నారని శిక్షణ ఇవ్వడమే కాకుండా పూర్తి చేసుకున్న అనంతరం మిషన్ కూడా మహిళలకు అందజేసి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కృషి చేస్తున్నారని కావున ప్రతి ఒక్క మహిళా కూడా శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె. ఉమామహేశ్వరి , ఈవోపీఆర్డి వై. వెంకటనాయుడు,టిడిపి మండల కన్వీనర్ కె వి కొండయ్య, టిడిపి నాయకులు వెంపటపు భారతి, చందక రామకృష్ణ, కర్రిశ్రీను,సాయి, బలగ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రయోజనాలే కూటమి ప్రభుత్వ లక్ష్యం :పల్లా.





**గాజువాక : పెన్ పవర్ ,మే 10 :** జగన్మోహన్ రెడ్డి చేతిలో దగా పడిన నవ్యాంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ వైపు తీసుకువెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ,గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు . గాజువాక పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎంపికైన 66 వ వార్డు కమిటీ అభినందిస్తూ మాట్లాడారు .గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్వహించారు .ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలోనే గాజువాక నియోజకవర్గం మోడల్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రధానమంత్రి మోడీ సహకారంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడతుందని, మే నెలలో తల్లికి వందనం కార్యక్రమం ద్వారా చదువుకుంటున్న ప్రతి విద్యార్థి కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ పరిశీలికుడు ఎం వి ఆర్ చౌదరి మాట్లాడుతూ. గాజువాక నియోజకవర్గంలో సంస్థగతంగా పార్టీని బలోపేతం చేయటమే లక్ష్యంగా పారదర్శంగా వార్డ్ ఎన్నికలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ ఎండి రఫీ సీనియర్ టిడిపి నాయకుడు చెరుకూరు నాగేశ్వరరావు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్వర్ణ పూడి రాంబాయి టిఎన్ఎఫ్ఎస్ అధ్యక్షుడు సాకే రతన్ కాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 66వ అధ్యక్షుడిగా ఎన్నికైన గోమాడ వాసు, ప్రధాన కార్యదర్శి ఎండి మూర్తుజ, ఎంపికైన క్లస్టర్ ఇంచార్జి, వార్డ్ కమిటీని పల్లాశ్రీనివాసరావు రావు అభినందించారు.

# ఆదివాసీ సమాజానికి గందరగోళం సృష్టించవద్దు

- ఆదివాసీ పార్టీ,ఆదివాసీ జెఎసి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 10:** ఆదివాసీ సమాజానికి గందరగోళం సృష్టించవద్దని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు,ఆంధ్ర ప్రదేశ్

ఆదివాసీ జెఎసి రాష్ట్ర వైస్ ఛైర్మన్ మొట్టడం రాజబాబు హెచ్చరించారు.భారత రాజ్యాంగంలో 5వ షెడ్యూల్డ్ ఉంది.5వ షెడ్యూల్డ్ లో విధాన పరమైన నిర్ణయం గిరిజన సలహా మండలి(టిఎసి)ద్వారానే జరుగుతుంది.కొంతమంది జిఓ నెం 3 కి బదులుగా ఆర్డినెన్స్ ఇవ్వాలంటారు.ఆర్డినెన్స్ అనేది పార్లమెంట్ లేదా అసెంబ్లీ సమావేశాలు లేనప్పుడు అత్యవసరంగా చేసుకొనే చట్టం.కేంద్రంలో రాష్ట్రపతికి రాష్ట్రంలో గవర్నర్ కి అధికరణ 123 మరియు అధికరణ 213 ద్వారా ఇవ్వబడ్డాయి.షెడ్యూల్ ప్రాంతంలో అత్యవసరంగా చట్టం చేసుకోవాలంటే గిరిజన సలహా మండలి(టిఎసి)ని సమావేశ పరిస్తే సరిపోతుంది. పార్లమెంట్ లేదా అసెంబ్లీ ద్వారా ఇప్పటికే ఉన్న చట్టాన్ని షెడ్యూల్ ప్రాంతానికి అనుకూలంగా మార్చుకోవటం లేదా కొత్త చట్టాన్ని తయారు చేసుకునే అధికారం గిరిజన సలహా మండలి(టిఎసి)కి ఇవ్వబడింది. జిఒనెం 3 రద్దు అయ్యి గత మూడు సంవత్సరాలుగా ఆర్డినెన్స్, ఆర్డినెన్స్ అంటున్నారు కొందరు,గత మూడు సంవత్సరాలలో 9 సార్లు అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. షెడ్యూల్ ప్రాంతానికి సంబంధంలేని ఆర్డినెన్స్ ప్రస్తావన ఎందుకు వస్తుందో,ఆర్టికల్ 244(1) అనుసరించి గవర్నర్ ద్వారా చట్టం చేయవచ్చు.అసెంబ్లీకి సంబంధం లేదు.ఒక రోజు గిరిజన సలహా మండలి తీర్మానం చేస్తే,ఇంకొక రోజు గవర్నర్ ఆమోదం చేస్తే,రెండు రోజుల్లో చట్టం చేసుకోవచ్చు,కావల్సిందల్లా చిత్తశుద్ధి.చట్టం లేకుండా జిఓ ఇస్తే కోర్టు కొట్టివేస్తుంది.సామాన్యులకు కూడా అర్థమయ్యే సులువైన పద్ధతిలో షెడ్యూల్ ప్రాంతంలో చట్టాలు చేసుకునే వెసులు బాటు రాజ్యాంగం కల్పించింది. అది అర్థం కాకో లేక ఆదివాసులకు మేలు చేకూర్చటం ఇష్టం లేకో సంబంధిత అధికారులు ఆ ప్రక్రియను అనుసరించటం లేదు. రాజ్యాంగబద్ధంగా జిఓ నెం 3 వచ్చినప్పటికీ రాజ్యాంగ ప్రక్రియను అనుసరించలేదనే సాంకేతిక కారణాన్ని చూపించి 2018లో వాదనలు ముగిసిన కేసు తీర్పును 2020 ఏప్రిల్ 22న ఇవ్వడం జరిగింది.

ఆదివాసీల శ్రేయోభిలాషులు అనే ముసుగులో కొంతమంది 5వ షెడ్యూల్ కు సంబంధంలేని పదాలను వాడుతూ అమాయక ఆదివాసీలను తికమక పెడుతూ అంటే కన్ఫ్యూజ్ చేస్తూ ఆదివాసీలకు కీడు చేయాలని ఆలోచన కలిగిన కొందరు అధికారులకు బలాన్ని చేకూరుస్తున్నారు. ఈ విషయాన్ని పసిగట్టినా కూడా మాట్లాడలేకపోవడం ఆదివాసీల దౌర్భాగ్యం.రాజ్యాంగంలో ఏ ప్రొవిజన్ ద్వారా 5వ షెడ్యూల్డ్ ప్రాంతానికి ప్రెసిడెన్షియల్ ఆర్డర్ తీసుకుని వస్తారు. రాజ్యాంగంలో చట్టాలు చేసే విధానం 10 భాగం,5వ షెడ్యూల్డ్ లో ఉండగా ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఎలా తీసుకొని వస్తారు,దేని కొరకు తీసుకొస్తారు. 5వ షెడ్యూల్డ్ ప్రాంతానికి ప్రెసిడెన్షియల్ ఆర్డర్ అనే ప్రస్తావనే లేదు,ఆర్డినెన్స్ అనే ప్రస్తావనే లేదు.రాజ్యాంగంలో 10 వ భాగం,5 వ షెడ్యూల్డ్ లో స్పష్టంగా పేరా 5(1),5(2)ప్రకారం చట్టాలు చేసుకోవచ్చని చెబుతుంటే,ఆ విధానం ప్రస్తావించకుండా, ఆ విధానం ఆదివాసీలకు తెలపకుండా రాజ్యాంగంలో ఉన్నవి మాట్లాడకుండా,ఆదివాసీలకు అర్థం కానీ పదాలను వాడుతున్నారు.రాజ్యాంగంలో ఉన్న పదాలను వాడడానికి వారికి ఏమైనా

నామోషీగా ఉందా లేక పెద్ద పెద్ద పదాలు వాడితే గొప్పతనం వస్తుందని వాడుతున్నారా అని ఆయన ఎద్దేవా చేశారు.

# బస్ స్టాప్ ఆక్రమించారని తాసిల్దార్ కు ఫిర్యాదు.


- లోతేరు బస్ కాంప్లెక్స్ ఆక్రమణదారులపై శాఖపరమైన చట్టపరమైన చర్యలు చేపట్టాలి.
- ట్రైబల్ ఫ్యామిలీ వెల్ఫర్ సొసైటీ.





**అరకులోయ పెన్ పవర్ 10:** అరకులోయ మండలం లోతేరు గ్రామపంచాయతీ కేంద్రంలో గ్రామం నడిబొడ్డున ప్రధాన రహదారికి పక్కన ఆర్టీసీ బస్ స్టాప్ ను కొందరు స్థానికులు ఆక్రమించారని స్థానిక గ్రామస్తులు శనివారం మండల తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారులు మాట్లాడుతూ బస్ స్టాప్ నిర్మాణం చేసి సుమారు 20 సంవత్సరాలు గడిచిందని. ప్రస్తుతం లోతేరు బస్ స్టాప్ శిధిలవ్యవస్థకు చేరుకోవడంతో కొందరు స్థానికులు ఆ స్థలంపై కన్నేసి ఆక్రమించుకున్నారని స్థానిక గ్రామస్తులు తెలిపారు.ప్రయాణికులు విశ్రాంతి కోసం బస్ స్టాప్ నిర్మించారని అయితే కొందరు లోతేరు గ్రామం స్థానికులు ఆ స్థలమును ఆక్రమించుకొని నూతన నిర్మాణం చేపడుతున్నారని స్థలం వాణిజ్య సముదాయము నిర్మించుకొని వారి సొంత అవసరాలకు వినియోగించుకుంటున్నారని వారు తెలిపారు.ఆర్టీసీ బస్ స్టాప్ స్థలం ప్రభుత్వ ఆస్తి, పంచాయితీ ఆదినములో ఉన్న స్థలము. అయినా ఆక్రమణదారులు ఆక్రమించుకొని నిర్మాణం చేపడుతున్నారని వారు తెలిపారు. స్థానిక గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని వారు తెలిపారు. అయితే గ్రామపంచాయతీ రెవెన్యూ అధికారులకు, పంచాయతీ అధికారులకు తెలియకుండా బస్ స్టాప్ స్థలంలో నూతన వాణిజ్య సముదాయం నిర్మించడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. బస్ స్టాప్ ఆక్రమణదారులపై చట్టపరమైన, శాఖపరమైన చర్యలు తీసుకోవాలని, బస్ స్టాప్ స్థలం ప్రభుత్వానికి అప్పగించి నూతన బస్టాప్ నిర్మాణానికి ఏర్పాటు చేయాలని, మండల తాసిల్దార్ కు స్థానిక లోతేరు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. లేనియెడల జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని, జిల్లా ఏజెన్సీ జడ్జి సివిల్ కోర్టులు సైతం ఆశ్రయిస్తామని లోతేరు గ్రామం స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కిల్లో అప్పలస్వామి,పట్టాసి . కొండలరావు, తెలగంజి .బికారి, అడారి.అజయ్,పాంగి .చిన్నబాబు ,శెట్టి .మధుసూదన్,త్రినాథ్,శంకర్,అప్పలస్వామి గ్రామస్తుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జర్రెలలో మెగా మెడికల్ క్యాంపు




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే 10:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జర్రెల పంచాయతీ కేంద్రంలో సంత మార్కెట్ వద్ద బిగ్ టీవీ మరియు జర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సౌజన్యలో డాక్టర్ మణిదీప్ పర్యవేక్షణలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు బిగ్ టీవీ రిపోర్టర్ కోటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కావున పరిసర గ్రామ ప్రజలు మెగా మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# లేటరైట్ కు అనుమతులు ఇవ్వరాదు



- అమాయకులను మభ్య పెట్టి భూ పట్టాలను సేకరిస్తున్నారు
- దీనికి వత్తాసు పలుకుతున్న కొంతమంది అధికారులు నాయకులు తీరు మార్చుకోవాలి
- బి సి వై పార్టీ జిల్లా ఇంఛార్జి రైతు సంక్షేమ సేవ సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో రాజన్

జి.మాడుగుల: పెన్ పవర్: అల్లూరి సీతారామరాజు జిల్లా. మే (10 ) జి.మాడుగుల మండలం నుర్మతి పంచాయతి నుర్మతి గ్రామంలోని లేటరైట్ కొండను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తవ్వకాలను అడ్డు కుంటామని చట్టా ప్రకారంగా పోరాడుతామని అన్నారు ఏజెన్సీ మన్య ప్రాంతంలో మైనింగ్ మాఫియా విచ్చల విడిగా చెలరేగుతు స్థానిక గిరిజనుల పేరుల మీద మైనింగ్ అనుమతులు తెచ్చుకుని 1/70 చట్టాన్ని తూట్లు పొడుస్తోన్నారని అన్నారు. అమాయక ఆదివాసులను మభ్య పెట్టీ కొంతమంది స్థానిక నాయకుల అండదండలతో బలవంతపు తీర్మానాలు సేకరించి అటవి సంపద కొల్లగొడుతున్నారు గిరిజన నాయకులు చూసి చూడనట్టు వ్యవహరించడం విడ్డూరం నాడు ఒక కొన్ని ప్రాంతంలో మొదలుపెట్టి నేడు ఏజెన్సీ ప్రాంతమంత ప్రాకుతున్నారు. ఈ మైనింగ్ మాఫియాను తిప్పి కోటవలసిన బాధ్యత ప్రతి ఒక ఆదివాసికీ ఉంది ఆదివాసీ జాతికి జీవనాధారమైన కొండలను అభివృద్ధి పేరుతో అమాయకులను మాయమాటలను చెప్పి ధ్వంసం చేస్తే ఊరుకోము ఇప్పటికే %+ఖ% వీధి మండలం చాపరతి పాలెం మరియు నుర్మతి కొండలను తవకలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం ఉంది దీనిని వెనక్కి తీసుకోవాలి లేదంటే భారీ మూల్యం చెల్లించుకొని ప్రజా ఆగ్రహానికి గురి కాక తప్పదు అనీ అన్నారు రెవెన్యూ అధికారులు అనుమతులను ఆపాలి లేదంటే మేము కోర్టు నీ ఆశ్రయించి ఆదివాసీ హక్కుల వ్యతిరేకులను శిక్ష పడేలా చేస్తాము కూటమి నాయకులు దీనిని స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళి అనుమతులను అపాలి మరియు ఆదివాసీ ప్రజానీకం తాత్కాలిక సుకాల కోసం ఆశించకుండా రాబోయే తరాల భవిష్యత్తు కోసం ఆలోచించాలన్నారు ప్రతి ఒక్కరూ మైనింగ్ తవ్వకాలను జరిపితే భవిష్యత్ తరాలకు కలిగే అన్నార్ధలను అవగాహన పరుచుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమానికి పీసా కమిటీ సభ్యులు వీ బలన్న, టీవీ రమణ జనసేన పార్టీ మండల అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీ బ్రహమాలింగం,సాంబ,గణేష్,తదితరులు పాల్గొన్నారు

# అమ్మను మించిన దైవం లేదు



## ఆకట్టుకున్న తల్లులకు పాదపూజ

## తొలి గురువు అమ్మను పూజించాలి

ఆలమూరు, పెన్ పవర్,మే 10:అమ్మతనం కన్నా కమ్మనైనది ఈసృష్టిలో లేదని, అమ్మను అందరూ దైవంగా ఆరాధించి పూజించాలని కొత్తపేట ఐసీడీఎస్ సీడీపీఓ అధికారి గజలక్ష్మి అన్నారు. మదర్స్ డేను పురస్కరించుకుని ఒక రోజు ముందుగా మండల కేంద్రమైన ఆలమూరులో గ్రామ అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఈకార్యక్రమాన్ని సీడీపీఓ గజలక్ష్మి ప్రారంభించారు. స్థానిక యానాదులపేటలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లికి వందనం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. అంగన్వాడీ చిన్నారులందరూ తమ తల్లులకు కాళ్లు కడిగి పాదపూజ చేసి అశీర్వచనాలు అందుకున్నారు. అంగన్వాడీ కార్యకర్తలు సీహెచ్.సరోజారాణి, జి.లక్ష్మీకుమారి జి.సూర్యకుమారి. వి.ఆనందకుమారి, ఎం.రామలక్ష్మి, డి.మణి, బి.వరలక్ష్మి, డి.శ్యామల తదితరులు ఈసందర్భంగా మదర్స్ డే ఆవశ్యకతను వివరించారు. ప్రతి బిడ్డ తొలి పలికే అమృతం లాంటి పదం అమ్మ అని తెలియజేశారు. అమ్మ లేకుంటే ఈసృష్టే లేదేని, ప్రేమమూర్తి లాంటి అమ్మ రుణాన్ని ఎన్నటికి తీర్చుకోలేనిదన్నారు. జీవితంలో తొలి గురువుగా భావించే తల్లిని అందరూ ఎల్లప్పుడు గౌరవించి అమె అడుగుజాడల్లో నడవాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లోనున్న అంగన్వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ శాఖ ఆదేశాల మేరకు తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మదర్స్డేను పురస్కరించుకుని ఆలమూరు శివారు యానాదుల పేటలోనున్న 168 అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న సీనియర్ హెల్పర్ గంధం రత్నంకు ఘన సత్కారం జరిగింది. స్థానిక అంగన్వాడీ కేంద్రంలో సుమారు 35 యేళ్ల నుంచి సుదీర్ఘంగా సేవలను అందిస్తున్న ఆమెను గ్రామస్తుల సమక్షంలో గ్రామ అంగన్వాడీ కార్యకర్తలందరూ దుశ్శాలువ కప్పి నూతన వస్త్రాలను. పూలు, పండ్లను అందజేసి ఘనంగా సత్కరించారు. సూపర్వైజర్లు టిఎన్వి.నాగలక్ష్మి, బి,వరలక్ష్మి, వై.అరుంధతి పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పంపిణీపై విజిలెన్స్ మరింత విస్తృత పరచాలి

## -లక్ష్యాల నిర్ధారణలో అలసత్వం చూపవద్దు

## - కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, మే 10:** రబీ సీజన్లో ధాన్యం సేకరణ విషయంలో కార్యాచరణ సిద్ధం చేసుకునే విధానంలో దిగుబడుల అంచనా మేరకు లక్ష్యాలను నిర్దేశించు కోవాలని, పిడిఎస్ లక్ష్యాలను అనుబంధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకునే బాధ్యత, అందుకు అనుగుణంగా ఫోర్టిఫైడ్ రైస్ నిల్వలు జిల్లా మేనేజర్(పౌర సరఫరాల) పై ఉందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడుతో రబీ ధాన్యం సేకరణ, సిఎమ్ఆర్ లక్ష్యాలు, పిడిఎస్ బియ్యం పంపిణీ, కెర్నల్ వెరైటీ, రబీ సీజన్ ప్రారంభం నాటికి స్టాక్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ రబీ సీజన్లో ధాన్యం సేకరణ విషయంలో నిర్దిష్టమైన కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని, ఆమేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. పిడిఎస్ బియ్యం సరఫరా విధానంలో ఎటువంటి అవకతవకలు లేకుండా పటిష్టమైన కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించారు. సీజన్ ప్రారంభం నాటికి ముందే పిడిఎస్ బియ్యం కోసం నిర్దేశించుకున్న ఫోర్టిఫైడ్ రైస్ నిల్వ ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. సిఎమ్ఆర్ కింద 27,722 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ విషయంలో ఇప్పటి వరకు 22,533 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి అయిందని, వాటికి సంబంధించి రసీదు నిర్ధారణ చేసుకోవడం జరిగిందన్నారు. మిగిలిన 5,191మెట్రిక్ టన్నులకు మిల్లుల నుంచి రసీదులు పొందాల్సి ఉందన్నారు. పౌర సరఫరాల సంస్థ ద్వారా ప్రజా పంపిణీ కోసం కేటాయించే వరిలో సూక్ష్మపోషకాలను జోడించడం కోసం అవసరమైన ఫోర్టిఫైడ్ రైస్ ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. మిల్లింగ్, ప్రాసెసింగ్ సమయంలో వరిలో కోల్పోయిన సూక్ష్మపోషకాలను పునరుద్ధరించడానికి, ఇతర విటమిన్లు, ఖనిజాలను జోడించడం ద్వారా విటమిన్లు, ఖనిజాల స్థాయిని పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం సేకరించిన బియ్యంలో ఫోర్టిఫైడ్ రైస్ నిర్దేశించిన పాళ్లలో కలప వలసి ఉంటుందన్నారు.



సిఎమ్ఆర్ మిల్లులు వద్ద ధాన్యం నిల్వలు, ధాన్యం ఆడడం ద్వారా ఉత్పత్తి అయిన బియ్యం, అంతకు ముందు మిల్లులు వద్ద ఉన్న స్టాక్ తనిఖీ చేసుకుని మాత్రమే నిర్ధారణ చేయాలన్నారు. పునర్ వినియోగ విధానంపై దృష్టి పెట్టడం తప్పనిసరి అన్నారు. ఇందు కోసం అవసరమైన విజిలెన్స్ కార్యక్రమాలు సమాంతరంగా చేపట్టనున్నట్లు కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. జిల్లాకు 1258.664 మెట్రిక్ టన్నుల ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరా చెయ్యగా, జిల్లాలో 232 ఎమ్.టి లు వినియోగించగా 67 ఎమ్.టి లు నెల్లూరుకు, ఇంకా 789 ఎమ్.టి లు గోడౌన్ స్టాక్ రూపంలో ఉన్నట్లు తెలిపారు. ఇంకా 181.58 ఎమ్.టి లు నిలవ ఉందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం సేకరించిన బియ్యంలో ఫోర్టిఫైడ్ పోషక విలువలు పెంచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీటి విషయంలో ఎటువంటి అవకతవకలు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందు కోసం రవాణా వ్యవస్థపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ పర్యవేక్షణ తప్పనిసరి చెయ్యలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి ఎమ్.ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ టి.రాధిక, వ్యవసాయ, మార్కెటింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ వైరులు తగిలి 23 గొర్రెలు మృతి-4లక్షల 30 వేలు నష్టం





**చోడవరం పెన్ పవర్ మే 10:**చోడవరం మండలం గంధవరంలో కరెంటు షాక్ తగిలి సుమారు 23 గొర్రెలు చనిపోయాయి. గొర్రెలు వున్నా షెడ్ దగ్గర ఉన్న కరెంటు పోల్ ద్వారా గొర్రెల రెకుల షెడ్ ద్వారా ఇనుపకంచికి కరెంటు పాస్ అయ్యి ఆ కంచెని గొర్రెలు తాకడంతో గొర్రెలు పెంపకం దారుడు దేవర నారాయణ గొర్రెలు చనిపోవడం జరింగింది. దీంతో ఆయన కన్నీరు మున్నీర్ గా భాదిస్తున్నారు. ఈ సంఘటన స్థలానికి ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంటా శ్రీరామ్ శుక్రవారం పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మృతి చెందిన గొర్రెల 4 లక్షల 30 వేలు విలువ ఉంటాయని ఈ గొర్రెల మృతి చెందడంతో ఈ గొర్రెల పెంపకం రైతు కురుమ దాసు నారాయణ తమ యొక్క జీవనోపాధి కోల్పోయాడని మృతి చెందిచన గొర్రెలకు నష్టపోవడం చెల్లించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ సంఘటన స్థలానికి ఎలక్ట్రికల్ నర్సీపట్నం డి ఈ, చోడవరం ఏఈ, స్థానిక సందర్శించి ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. స్థానిక పశు వైద్య అధికారి పోస్టుమార్టం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంసి అధ్యక్షులు పల్లా నర్సింగరావు, మాజీ సర్పంచులు మొల్లి రామకృష్ణ, పల్ల అర్జున, మొల్లి అప్పలనాయుడు, పల్లా అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

# వారపు సంతలో గ్యాస్ సిలిండర్ ప్రమాదం.

- భయంతో ప్రజలు పరుగులు



**హుకుంపేట. పెన్ పవర్ మే 10.** హుకుంపేట మండలం వారసంతలో ఓ హెూటల్లో గ్యాస్ సిలిండర్ ప్రమాదం చోటుచేసుకుంది దీంతో సంతకు వచ్చిన ప్రజలు భయంతో పరుగులు తీశారు పక్కనే ఉన్న ఓ ఇంటి నీటి మోటారు సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు

శనివారం వారపు సంత కావటంతో చుట్టుపక్కల గ్రామ ప్రజలు పెద్దఏతున్న హుకుంపేట వారపు సంతకు రైతులు వచ్చి పండించిన పంటలు అమ్ముకొని వారికి కావలసిన వస్తువులు కొనుకొని. వెళుతుంటారు. అలాగే వ్యాపారస్తులు కూడా సంతకు వచ్చి వ్యాపారం చేసుకొని వెళ్తుంటారు ఓ వ్యాపారి సంతలో హెూటల్ నిర్వహిస్తూన్న సమయంలో గ్యాస్ సిలిండర్కు మంటలు వ్యాపించాయి వెంటనే అప్రమత్తమైన వ్యాపారి పక్కకనే వున్నా మోటారు సాయంతో మంటలను అదుపులోనికి తీసుకొని వచ్చారు ఎవరికి ఏమి జరగకపోవటంతో అందరూ ఊపిరి తీసుకొన్నారు

# మంచినీటి బోరు పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్, ఎంపీటీసీ

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మే 10:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సీలేరు గ్రామపంచాయతీ పరిధిలో సిపిహెచ్ క్యాంపు, అల్లూరి వీధి పరిధిలో పంచాయితీ జనరల్ ఫండ్ నిధులతో స్థానిక సర్పంచ్ పాంగి దుర్గో, ఎంపీటీసీ



సాంబమూర్తి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ రెండు ప్రాంతాలలో మంచినీటి కొరత అధికంగా ఉండటంతో మంచినీటి బోర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ వల్లి ప్రసాద్, మాజీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చింతపల్లి ఫారెస్ట్ డివిజన్ లో అటవీప్రాంతంలోప్రత్యేకభద్రతాచర్యలు

## డి ఆర్ ఓ వెంకటరాజు







**చింతపల్లి పెన్ పవర్ మే 10:-**చింతపల్లి అటవీ శాఖ డివిజన్ లో అటవీసంరక్షణనుమరింత పటిష్టం చేసేందుకు అటవీ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. డివిజనల్ అటవీశాఖాధికారి వై.వి. నరసింహారావు ఆదేశాల మేరకు, చింతపల్లి అటవీ పరిధి అధికారి బి. అప్పారావు సూచనలతో ఈ ప్రత్యేక కార్యాచరణ కొనసాగుతోందని డిఆర్ఓడి. వెంకటరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అటవీ ప్రాంతంలో ఎటువంటి నేరాలు జరగకుండా నిరోధించేందుకు స్ట్రైకింగ్ ఫోర్స్తో కలిసి విస్తృతమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇందులో భాగంగా, సిగినాపల్లి, గుర్రాలగొంది అటవీ ప్రాంతాల్లోని రంగురాళ్ల క్వారీలలో అక్రమ తవ్వకాలను అడ్డుకునేందుకు ప్రత్యేకంగా బేస్ క్యాంపును ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా, విలువైన టేకు తోటలను పరిరక్షించేందుకు, వాటిని అక్రమంగా తరలించకుండా నిరోధించేందుకు ముఖ్యమైన రహదారులపై, టేకు తోటల వద్ద రాత్రివేళల్లో స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బందితో గస్తీ ఏర్పాటు చేశామని తెలిపారు. వాహనాలను కూడా క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

రాత్రి వేళల్లో అడవుల్లో అనుమానాస్పదంగా తిరుగుతూ వన్యప్రాణులను వేటాడటం చట్టరీత్యా నేరమని డి వెంకటరాజు హెచ్చరించారు. ఎవరైనా అటవీ నేరాలకు పాల్పడితే, వారిపై అటవీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. మానవాళికి జీవనాధారమైన అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. అటవీ నేరాలకు సంబంధించిన సమాచారం ఏదైనా ఉంటే వెంటనే అటవీ అధికారులకు తెలియజేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## “విశాఖపట్నం చరిత్ర” పుస్తక ఆవిష్కరణ



**కాకినాడ.పెన్ పవర్ మే 10 :**స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రముఖ రచయిత ర్యాలి ప్రసాద్ రచించిన “విశాఖపట్నం చరిత్ర” పుస్తక ఆవిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన అదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ మరియు ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి శ్రీమతి లక్ష్మీరాజ్యం దంపతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శేషారెడ్డి మాట్లాడుతూ ఈనాటి తరానికి విశాఖపట్నం ప్రాచీన కాలం నుండి విశిష్టతను తెలిపేది ఈ విశాఖపట్నం చరిత్ర పుస్తకమని, నేటి సోషల్ మీడియా కాలంలో పుస్తక పఠనం చాలా తగ్గిందని, తిరిగి యువత మన ప్రాంతం చరిత్రను తెలుసుకోవాలని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఎన్.బుచ్చిరెడ్డి మాట్లాడుతూ చరిత్ర రచనలు చేయడం రాబోయే తరాలకు చాలా అవసరమని రచయిత ర్యాలి ప్రసాద్ ఆ పనిని చేస్తున్నారని అభిప్రాయ పడ్డారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త తాడి మాచారెడ్డి మాట్లాడుతూ సమాజం చరిత్రను ఆసక్తిగా చదివే విధంగా రచయిత ఈ పుస్తక రచన చేశారని అభిప్రాయ పడ్డారు.రచయిత ర్యాలి ప్రసాద్ మాట్లాడుతూ గౌతమ బుద్ధుని కాలం నుండి విశాఖపట్నం చారిత్రకంగా తన ప్రత్యేకతను చాటుకుంటూ వస్తుందని, ఆ చరిత్ర నేటి తరానికి అందించాలని ఈ పుస్తకం రచించినట్లు తెలియజేశారు. అనంతరం రచయిత ర్యాలి ప్రసాదును ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్. సూర్య భాస్కర్,టివివి సత్యనారాయణ,కె.రామరాజు, వడిశెట్టి భాస్కర రెడ్డి, పలువురు సాహిత్యాభిమానులు, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## జిజిహెచ్ లో అందుబాటులోకి అదునాతన యునైటెడ్ సిటీ స్కాన్

- ప్రారంభించిన సూపరింటెండెంట్ విఠల్





**కాకినాడ.పెన్ పవర్ మే 10 :**కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో యస్.ఎల్.డయాగ్నొసెస్, పబ్లిక్ అండ్ ప్రయివేట్ భాగస్వామ్య పద్ధతి నిర్వహించ బడుతున్న సిటీ స్కానింగ్ సెంటర్లో శనివారం అదునాతన మైన న్యూ యునైటెడ్ సిటీ స్కాన్ 80 స్లయిసెస్ యంత్రాన్ని ఆసుపత్రి సూపరింటేండెంట్ డాక్టర్ ఎమ్. పి.ఆర్ విఠల్ చేతులు మీదుగా ప్రారంభించి రోగులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎస్. ఎల్ డయోగ్నిసిస్ నిర్వహణలో కేవలం 16 స్లీసెస్ మాత్రమే ఉండేదాని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంకేతికత పరుగులు పెడుతున్న తరుణంలో ఇంకా పాతకాలం నాటి సిటీ యంత్రాన్ని తొలగించి అదునాతన మైన యంత్రాన్ని ఎస్. ఎల్. దయాగ్నొసెస్ సంస్థ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ నూతన సిటీ స్కాన్ ద్వారా ఖచ్చితమైన రోగనిర్ధారణ సులభతరం అవుతుందని తెలిపారు. గుండె కు సంబందించిన రక్త నాళాల పని తీరును కూడా నిర్ధారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కేవలం పెద్ద ప్రయివేట్, కార్పొరేట్ ఆసుపత్రులలో మాత్రమే ఉండే యునైటెడ్ సిటీ స్కానర్ 80 స్లీసెస్ మిషన్ ఇపుడు కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు అందుబాటులోకి రావడం మంచిపరిణామం అన్నారు. క్లారిటీ, క్వాలిటీ కలిగిన ఈ సిటీ స్కానర్ మూలంగా రోగులకు బహుళ ప్రయోజనాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటేండెంట్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## దేశ రక్షణ కోసం ప్రాణత్యాగంచేసిన వీర జవాన్లు దేశానికి గర్వకారణం

- వీర మరణం పొందిన జవాన్ల విగ్రహాలను ఏర్పాటు చేయాలి
- జమ్మలమడక నాగమణి



**కాకినాడ.పెన్ పవర్ మే 10 :**భారత్–పాకిస్తాన్ సరిహద్దులో జరిగిన కాల్పుల్లో వీరమరణం పొందిన భరతమాత ముద్దుబిడ్డ శ్రీ సత్యసాయి జిల్లాలోని గోరంట్ల మండలం,కళ్ళి తాండ గ్రామానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం తనను ఎంతో కలచివేసింది అని రాష్ట్ర వైసీపీ మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లు దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. మురళి నాయక్ చేసిన త్యాగం భారతజాతి మరిచిపోదని ప్రభుత్వం దేశం కోసం ప్రాణాలర్పించిన జవాన్ల త్యాగానికి గుర్తుగా వారి వారి స్వస్థలాలలో వారి విగ్రహాలను ఏర్పాటు చేసి వారిని గౌరవించాలని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి ఆమె తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

# ముస్లిం మద్రసలో సమ్మర్ క్యాంపు

**కాకినాడ.పెన్ పవర్ మే 10:** వేసవి సెలవుల్లో ముస్లిం పిల్లల ఉజ్వల భవిష్యత్తు, మంచి క్రమ శిక్షణ కోసం కాకినాడ నగర మసీదు కమిటి అధ్యక్షులు, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో కాకినాడ జగన్నాధపురంలోని మదర్స ఇస్లామియా అహ్మదియా హాస్టల్లో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ఘనంగా ముగిసింది.శనివారం ఉదయం సమ్మర్ క్యాంప్ ముగింపు సందర్భంగా మసీదు కమిటి అధ్యక్షులు ఖాదర్లీ ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ప్రముఖ వ్యాపారవేత్త బషీర్ పాల్గొని సమ్మర్ క్లాస్లకు హాజరైన పిల్లలకు సర్టిఫికెట్స్,ప్రోత్సహక బహుమతులను అందజేసారు. ఈ సందర్భంగా మసీదు ఇమామ్ ప్రభుత్వ ఖాజీ షేక్ గౌస్ ముహయుద్దీన్ హబీబీ మాట్లాడుతూ గత నెల 30వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు మొహిఏ మిల్లత్ దీనీ తాలీమ్ ఓర్ తర్బియతీ సమ్మర్ క్యాంప్ ను ఉదయ 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్యాంప్ దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొని ఈ సమ్మర్ క్లాస్లను సద్వినియోగం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ క్యాంప్కు తమపిల్లలను పంపించిన తల్లిదండ్రులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మస్జీద్ అధ్యక్షులు ఖాదర్ ఆలీఖాన్ మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంప్ నేర్చుకున్న విషయాలను విద్యార్థులు ఎప్పటికి మరవకుండా ఇంటిలో కూడా పాఠనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్



కమిటి సభ్యులు అబ్దుల్ మహాబూబ్ బాషా, ఎండి అన్సర్, ఎ.హెచ్.కె.దుర్రానీ, షేక్ అజీవుద్దీ, అబ్దుల్ ఖాదరీ జిలానీ, ఎం.ఆర్.హెచ్.కె. దుర్రానీ, ఇషాక్ జీనాతుల్లాఖాణ్, లాల్ మహ్మద్ అలీషా,షేక్ కశీం, షేక్ సందాని, షేక్ షామ్మిల్లా, ఎండి ముజీబులాఖాన్, రోటరీయన్ అహ్మద్, నాయకులు అన్సరీ, తదితరులు పాల్గొన్నారు.

# మోడీకి యుద్ధాన్ని ఎదుర్కొనే శక్తిని, ఆరోగ్యాన్ని ఇవ్వాలని ప్రత్యేక పూజలు.







**కిర్లంపూడి, పెన్ పవర్,మే 9 :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి యుద్ధాన్ని ఎదుర్కునే శక్తిని ఆరోగ్యాన్ని ప్రసాదించాలని పలు ఆలయాల్లో బిజెపి నాయకులు ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కిర్లంపూడి వన దుర్గాదేవి ఆలయంలోను, రామకృష్ణాపురం శ్రీరాముడు ఆలయంలోనూ, తొలి తిరుపతి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు భజనలు చేసి భారత్, పాకిస్తాన్ ల మధ్య యుద్ధం జరుగుతున్న దృష్ట్యా ప్రధాని నరేంద్ర మోడీకి మంచి ఆరోగ్యంతో పాటు యుద్ధాన్ని ఎదుర్కొనే శక్తిని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వర రావు, కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు, గోనేడ ఎంపీటీసీ, బిజెపి నాయకులు అల్లు శివరామకృష్ణ, కోనేటి శ్రీనివాసరావు,గొడే లక్ష్మి,, మంగతాయారు, పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరవీరుడి కి అశ్రునివాళి

**బంజారా బజారంగి బేరి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ**



**టీ నర్సాపురం,పెన్ పవర్,మే 10:**పాక్ భారత్ సరిహద్దుల్లో జరుగుతున్న సింధూర్ యుద్ధంలో వీరమరణం పొందిన ఎం మురళి నాయక్ కు కృష్ణాపురం గ్రామంలో బంజారా భజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో అమరవీరుడికి అశ్రునివాళి పేరుతో కొవ్వొత్తుల ర్యాలీనినిర్వహించారు.ఈసందర్భంగా సంఘ అధ్యక్షులు జరభల చందా నాయక్ మాట్లాడుతూ యుద్ధభూమిలో పోరాడుతూ వీరమరణం పొందిన మురళి నాయక్ ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచి ఉండి, యువతకు స్ఫూర్తిని కలిగిస్తూనే ఉంటాడని మురళి నాయక్ ప్రాణత్యాగాన్ని ఈ దేశం ఎప్పటికీ మర్చిపోదు అన్నారు.సంఘ ప్రధానకార్యదర్శిభూక్యావేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ పాక్ దుష్ట మూకలతో వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యంలో ఆత్మస్థైర్యం నింపడానికియావత్ దేశప్రజలుఏకమైసైన్యానికిఅండగా నిలవాలనికోరారు.భారతదేశం ఎప్పటికీప్రపంచశాంతినేకోరుకుంటుందని, కానీ దేశ సరిహద్దులు దాటి అమాయకప్రజలప్రాణాలను బలితీసుకుంటున్నతీవ్రవాదులకు గట్టిగా బుద్ధి చెబుతుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా తీవ్రవాదులను మట్టుపెట్టి, ప్రపంచ శాంతిని నెలకొల్పడానికి ప్రపంచ దేశాలన్ని ఏకం కావాలని అన్నారు.మాజీ గ్రామ సర్పంచ్ జరభల పూర్ణయ్య మాట్లాడుతూ దేశంకోసంపోరాడుతూయుద్ధభూమిలోనే అమరవీరులైన మురళి నాయక్ లాంటి సైనికుల ప్రాణాలకు విలువ కట్టలేమని, వారి కుటుంబాలకు ఎంత చేసినా అది తక్కువేనని అన్నారు. భవిష్యత్తు తరం సైనిక రంగాన్ని ఎంచుకోవడానికి,వారికుటుంబాలకు భరోసానివ్వడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి కుటుంబాలకు అండగా నిలవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో, భూక్యా రాంబాబు. భూక్యా భిగన్నాధం. భూక్యా రామప్రసాద్. భూక్యా రాములు. భూక్య పోతురాజు. ధరవత్ కిషోర్. తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం:



**టి నరసాపురం,పెన్ పవర్,మే 10:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పొందు పరచిన అంశాలు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుఘోరంగావిఫలమయ్యాయని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ( బికెఎంయు) ఏలూరు జిల్లా కార్యదర్శికు ంచెవసంతరా వువిమర్శించారు .టి.నర్సాపురంపంచాయతీలోనిగండిచెరువు లో పనిచేస్తున్న ఉపాధి కూలీల సమస్యలనుశనివా రంఅడిగితెలుసుకు న్నారు.ఈసందర్భం గాఆయనమాట్లాడుతూకేంద్రరాష్ట్రప్రభుత్వాలు ఉపాధి హామీపథకంకునిధు లుతగ్గించిపథకాన్నినిర్వీర్యంచేయ డానికికుట్రలుచేస్తున్నాయని విమర్శించారు. ఉపాధి కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి ఉపాధి కార్మికుడికిసంవత్సరానికి 200రోజులుపనిదినాలుకల్పించి,రోజుకి రూ 700/– కనీస కూలీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎండలో పనిచేస్తున్న కార్మికులకు టెంట్లు ఏర్పాటు చేసి,త్రాగునీరు, మజ్జిగ తో పాటు మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలి అన్నారు. మహిళా కూలీలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తాడిగడప జయరాజు, వీరంకి వెంకట్రావు,పులిసత్యనారాయణ, కొండపల్లి మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువుల ధరలను అదుపులో ఉంచాలి

**జిల్లా పౌరసరఫరాఅధికారి రుద్రరాజు సత్యనారాయణ రాజు**



**కాకినాడ.పెన్ పవర్ మే 10 :**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు ధరల నియంత్రణ పై జిల్లాలో గల పప్పు దినుసుల వర్తకులు, కిరాణా మర్చంట్ అసోసియేషన్, బియ్యం వ్యాపారస్తులు హెూల్సేల్ రిటైల్ వర్తకులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్స్ మరియు పౌరసరఫరా సిబ్బందితో కలిసి సమావేశం నిర్వహించడం జరిగినది. సమావేశమునకు జిల్లాలో గల నిత్యవసర వస్తువుల సంబంధించిన వ్యాపారస్తులందరూ కూడా హాజర య్యారు.భారతదేశ ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ధరలను అదుపులో పెట్టుటకు దిశా నిర్దేశం చేసారని ప్రతిరోజు అన్ని నిత్యవసర వస్తువుల ధరలపై పర్యవేక్షణ చేయుచున్నారని ఇందు విషయమై జిల్లాలో ప్రైస్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి ఉన్నామని తెలిపారు.ఈరోజు ఉన్న ధరలు గత వారం ఉన్న ధరలను, నెల క్రిందట అదే విధంగా సంవత్సరం కిందట ఉన్న ధరలను అన్ని కూడా కూలంకుశంగా మీటింగ్లో చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఎప్పటికప్పుడు ధరలను అదుపులో పెట్టుటకు సూచనలు ఇస్తున్నారని రాష్ట్ర కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిన్న రాష్ట్రవ్యాప్తంగా అధికారులకు తెలియజేశారని జిల్లా పౌర సరఫరా అధికారి ఆర్ సత్యనారాయణ రాజు తెలియజేశారు. కాకినాడ జిల్లాలో గల ప్రజలు ధరల విషయంలో ఏ విధమైన ఇబ్బంది పడకుండా ప్రతి వ్యాపారస్తులు నిత్యవసరవస్తువులను సరసమైన ధరలకు అందుబాటులో ఉంచాలని జిల్లా పౌర సరఫరా అధికారి రుద్రరాజు సత్యనారాయణ రాజు తెలియజేశారు.

## ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయంలో వీర జవాన్ మురళి నాయక్ కు ఘననివాళి.



**కాకినాడ.పెన్ పవర్ మే 10 :**భారత్–పాకిస్తాన్ సరిహద్దులో జరిగిన కాల్పుల్లో పాకిస్తాన్ సైన్యం జరిపిన దాడిలో వీరమరణం పొందిన భరతమాత ముద్దుబిడ్డ శ్రీ సత్యసాయి జిల్లాలోని గోరంట్ల మండలం, కళ్ళి తాండ గ్రామానికి చెందిన మురళి నాయక్ కి ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయంలో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ అనుచరులు మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లు దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. మురళి నాయక్ చేసిన త్యాగం మరిచిపోలేని ఘట్టమని, ఆయన కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు.మురళి నాయక్ త్యాగానికి పుష్పాంజలి సమర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించి,ఆయన సాహసం మరియు వీరత్వాన్ని స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస్ (బున్ని), ఆఫీస్ ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి,న్యూటన్ ఆనంద్,గింజాల శ్రీనివాస్,చింతపల్లి అర్జున్,బండి నరేంద్ర, ముత్యాల అనిల్, యాళ్ల చక్రవర్తి, బర్ల శ్రీనివాస్, సూరిబాబు,కళ్యాణి రమేష్, రవి, నాని వాసు, వంశీ,తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూకే లో ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు




**కాకినాడ. పెన్ పవర్ మే 10 :** జెఎన్ యుకె ప్రాంగణం అలూమ్ని ఆడిటోరియం నందు విశ్వవిద్యాలయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్ కె. ప్రసాద్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయగా రెక్టార్ ప్రొ.కెవి. రమణ అధ్యక్షత వహించారు. యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి. శ్యామ్కుమార్, ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్స్ సెక్రటరీ డా.జి.పి.రాజు కో-ఆర్డినేటర్లుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్క. ప్రసాద్ మాట్లాడుతూ జాతీయస్థాయి క్రీడాపోటీలు మరియు ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్లలో జెఎన్టియుకె విద్యార్థులు సాధించిన విజయాలకు గుర్తుగా నేడు విశ్వవిద్యాలయ క్రీడా దినోత్సవ వేడుకలు గుర్తుండిపోయే రోజు అని పేర్కొన్నారు. విద్యార్థులు ముఖ్యంగా విద్యతో పాటు మంచి అభిరుచులు, క్రీడలలో ఉత్తేజంగా ఉంటే వ్యక్తిత్వ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. మన లక్ష్యాలను చేరుకునేందుకు క్రీడలు ఒక అద్భుతమైన అవకాశమని, క్రీడలలో పాల్గొనడం ద్వారా మనం సహచరులకు, స్నేహితులకు, ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. శారీరక ధృడత్వానికి, మానసిక ఒత్తిడిని నుండి బయటపడేందుకు క్రీడలు దోహదపడతాయని, క్రీడల ద్వారా మన జీవిత గమనం మారుతుందన్నారు. క్రీడలతో మన వైఖరి, నడవడిక సానుకూల ధోరణి వైపు మారుతుందని విద్యార్థులకు సూచించారు. విద్యలో రాణించాలనుకునే విద్యార్థులు క్రీడల్లో పాల్గొనట్లయితే ఇంకా బాగా రాణించగలరన్నారు. క్రీడల ద్వారా క్రీడాస్ఫూర్తి అలవడడం, మనస్తత్వం మారడంతో పాటు మేనేజ్మెంట్ స్కిల్స్ పెంపొందుతాయన్నారు. క్రమశిక్షణ, ప్రేరణతో విద్యార్థులను క్రీడలలో ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న వ్యాయామ అధ్యాపకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రెక్టార్ ప్రొ. కెవి.రమణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రీడలలో పాల్గొనడం ద్వారా వారిలో క్రీడా స్ఫూర్తి, అంకితభావం, ధృడసంకల్పం, క్రమశిక్షణ అలవడుతుందన్నారు. తద్వారా వారు జీవితంలో ఉన్నత శిఖరాలనుఅధిరోహించవచ్చునన్నారు. ముందుగా పాకిస్తాన్తో జరుగుతున్న యుద్ధంలో అమరులైన భారతదేశానికి చెందిన వీర జవాన్ల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. అనంతరం యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి.శ్యామ్కుమార్ 2024-2025 విద్యాసంవత్సరంలో విశ్వవిద్యాలయం తరపున నిర్వహించిన క్రీడలలో పాల్గొన్న క్రీడకారుల వివరాలు, జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొన్న వారి వివరాలతో పాటు వార్షిక నివేదికను సభాముఖంగా తెలియజేశారు. జెఎన్టియుకె యూనివర్శిటీ తరపున జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు, విజేతలకు సర్టిఫికెట్లతో పాటు నగదు బహుమతిని అందజేయడంతో పాటు వివిధ క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, ఫిజికల్ డైరెక్టర్లకు, కోచ్ మరియు మేనేజర్ లకు అతిథులు సర్టిఫికెట్లను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. క్రీడా దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించినందుకు గాను స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా. జి. శ్యామ్కుమార్, ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్స్ సెక్రటరీ డా.జి.పి. రాజు మరియు వ్యాయామ అధ్యాపకులకు, సిబ్బందికి ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్.ప్రసాద్ అభినందనలుతెలియజేశారు. ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్స్ సెక్రటరీ డా.జి.పి.రాజు కార్యక్రమానికి వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, మాజీ ఉపకులపతులు, సీనియర్ ప్రొఫెసర్లు, బోధన, బోధనేతర సిబ్బంది, జెఎన్టియుకె మరియు అనుబంధ కళాశాలల వ్యాయామ అధ్యాపకులు, క్రీడాకారులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కిర్లంపూడిలో ఘనంగా తల్లికి వందనం.





**కిర్లంపూడి, పెన్ పవర్,మే 9:** మండల కేంద్రమైన కిర్లంపూడి 1 అంగన్వాడీ సెంటర్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లికి వందనం కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని తల్లులతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడమే కాకుండా, పిల్లలతో తల్లులకు పాదాభివందనం కార్యక్రమం వహించారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల తల్లితండ్రుల పట్ల,చిన్న తనం నుండి పిల్లలకు గౌరవభావం పెరుగుతుందని పలువురు తల్లులు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సిహెచ్ రత్నం, బి సూర్యావతి, సిహెచ్ రాణి,పి ప్రభావతి, పి మంగయమ్మ, జి గంగాభవాని, షేక్ హసీనా బేగం,ఎం నూక రత్నం, అధిక సంఖ్యలో తల్లులు పాల్గొన్నారు.

# పెనుమంట్ర గ్రామ టిడిపి అధ్యక్షుడుగా గంట వాసు

- టీడీపీ నాయకులు అభినందనల వెల్లువ



**పెనుమంట్ర, పెన్ పవర్, మే-10:** పెనుమంట్ర గ్రామ టిడిపి అధ్యక్షుడిగా గంటా వాసు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు వాసును మండల టిడిపి అధ్యక్షుడు తమనంపూడి శ్రీనివాస్ రెడ్డి (బుల్లా) ఆధ్వర్యంలో శుక్రవారం టిడిపి నాయకులు పూలదండలు శాలువ కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గంట వాసు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమంలో దూసుకు పోతుందని అన్నారు. గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులు అందరికీ చేరేలా పనిచేస్తానని అన్నారు. తమను గ్రామ అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు తెలుగు తమ్ములందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కర్రీ అచ్యుత రామారెడ్డి, చింతా రామకృష్ణ, వెలగల బుల్లి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వనంపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జయంతి వేడుకలు



**పెనుమంట్ర, పెన్ పవర్, మే-10:** మండలంలో నెగ్గిపూడి గ్రామ పరిధిలో ఉన్న చిన్న అంతర్వేదిగా ప్రసిద్ధిగాంచిన వనంపల్లి శ్రీ లక్ష్మీనరసింహాస్వామి వారి జయంతి సందర్భంగా ఆలయంలో ఆదివారం ఉదయం నుండి అభిషేకములు జరుగునని ఆలయ అర్చకులు తోలేటి రాంబాబు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి జయంతి సందర్భంగా లక్షపుష్పార్చన మరియు తులసి పత్రిపూజ మరియు శాంతి కళ్యాణము మరియు సుదర్శనహోమము జరుగునని తెలిపారు. కావున యావన్నమంది భక్తులు శ్రీ స్వామివారి సేవలో తరించి తీర్ధ ప్రసాదములు స్వీకరించవలిసినదిగా రాంబాబు కోరారు.

# శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

**పెద్దాపురం, పెన్ పవర్, మే 10 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు పదిహేను వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 2,05,750, అన్నదాన విరాళాల ద్వారా రూ. 76,031, కేశఖండన ద్వారా రూ. 8,840 తులాభారం ద్వారా రూ. 700, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 24,690, మొత్తం రూ. 3,16,011 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం, అలాగే వేసవి దృష్ట్యా మజ్జిగ పంపిణీ చేశామని, సుమారు మూడు మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# టాటా ఎలక్ట్రానిక్స్ మెగా జాబ్ మేళాకు విశేష స్పందన.

**31 మంది ఎంపిక, నియామక పత్రాలు అందజేత.**

**కె గంగవరం పెన్ పవర్ మే 10:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నిరుద్యోగాన్ని రూపుమాపే ఉన్నత ఆశయంతో "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" ఆధ్వర్యంలో శనివారం రామచంద్రపురం వివిఎమ్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ప్రముఖ సంస్థ టాటా ఎలక్ట్రికల్స్ వారితో నిర్వహించిన మెగా జాబ్ మేళా కు నిరుద్యోగులు తరలివచ్చారు. ప్రఖ్యాత టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీ హెచ్ఆర్లు మేజర్ సరిత, దీపిక, శాంతిల్ లు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. అనంతరం అభ్యర్థుల యొక్క స్కిల్ నైపుణ్యత గుర్తించేందుకు పరీక్ష నిర్వహించారు. పరీక్షలో ఎంపికైన 31 మంది మహిళలకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ప్రప్రదముగా ప్రముఖ టాటా ఎలక్ట్రానిక్స్ వారి (బెంగళూరు సమీపంలోని -హొసూరు) వారితో మెగా జాబ్ మేళా నిర్వహించామన్నారు. ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, డిప్లొమా చదివిన వారు, 18 నుంచి 25 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారినే అప్రెంటిస్షిప్ కు ఎంపిక చేసామన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ టాటా ఎలక్ట్రికల్స్ యాజమాన్యంతో మాట్లాడి కోనసీమ జిల్లాలో ఈ మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రముఖ టాటా ఎలక్ట్రికల్స్ ఇంటర్వ్యూలో ఎంపిక అయిన వారికి మొదట అప్రెంటిస్షిప్ శిక్షణ ఇచ్చి ఆ శిక్షణా కాలంలో స్టైపండు ఇస్తారన్నారు. శిక్షణానంతరం పర్మినెంట్ ఉద్యోగాలు ఇస్తారని వెల్లడించారు. టాటా ఎలక్ట్రానిక్స్ ఎం ఎన్ సి కంపెనీ హొసూరులో వెయ్యి ఎకరాలకు పైగా విస్తీర్ణంలో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో, వసతులతో ఏర్పాటు చేయబడిందన్నారు. మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి ఎంపిక చేశారని తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం,రవాణా ఇతర సదుపాయాలన్నీ కల్పిస్తారు అన్నారు. ఈ కంపెనీలో ఉద్యోగం సంపాదించిన వారందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని సత్యం ఆశాభావం వ్యక్తం చేశారు.



# సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు

డి.ఎమ్.ఇ డాక్టర్ డి.వి.వి. ఎల్ నరసింహం





**కాకినాడ. పెన్ పవర్ మే 10 :** వైద్య రంగంలో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకుని ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని డి.ఎమ్.ఇ డాక్టర్ డి.వి.వి. ఎల్ నరసింహం పేర్కొన్నారు. శనివారం జిజిహెచ్ ప్రాంగాణం లోని ఆర్థోపెడిక్ విభాగం సెమినార్ హాల్లో ఆర్థో పెడిక్ విభాగం నిధులు సుమారు 2.82 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డ్ ఇంటరాక్టీవ్ టి.వి ని డి.ఎమ్.ఇ నరసింహం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు సులభంగా పాఠ్యాంశాల బోధనకు ఉపయోగపడుతుందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వైద్య రంగంలో కూడా పెను మార్పులు వస్తున్నాయని తెలిపారు. కాలంతో పోటీపడి అనుకున్న లక్ష్యాలను అధిగమించేందుకు విద్యార్థులకు ఆధునిక టెక్నాలజీ అందుబాటులోనికి తెచ్చిన ఆర్థో పెడిక్ విభాగాధిపతి, సూపరింటేండెంట్ డాక్టర్ విఠల్ ను ఆయన అభినంధించారు. ఈ సందర్భంగా ఆర్థో పెడిక్ విభాగాధిపతి, జిజి హెచ్ సూపరింటేండెంట్ డాక్టర్ విఠల్ మాట్లాడుతూ డిజిటల్ బోర్డ్ ఇంటరాక్టీవ్ టి.వి ద్వారా అదునాతన విధానంలో వైద్య విద్యార్థులకు బోధనలు నిర్వహించడం జరుగుతుందని అలానే శస్త్ర చికిత్స విధానం ద్వారా అవగాహన,అనుభవాలు అందజేయడాని అవకాశం ఉంటుందని తెలిపారు. ఆపరేషన్ థియేటర్ ను అనుసంధానం చేసి క్లిష్ట మైన, అరుదైన కేసుల పై జూనియర్ వైద్యులకు శిక్షణ తరగతులు బోధించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగరాయ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాళ్ళు డాక్టర్ శశి,డాక్టర్ పి. ఉమా మహేశ్వ రరావు,డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్. పి. యశోదమ్మ, ఏ.ఆర్.ఎమ్.వో డాక్టర్ వై. లావణ్య, ఆర్థో పెడిక్ ఫాకల్టీస్, పి. జి. వైద్యులు ఉన్నారు.

# మెరుగైన వైద్య సేవలందించేందుకు సమిష్టి సహకారం అవసరం

- జిజిహెచ్ సూపరింటెండెంట్
- డా.ఎమ్.పి.ఆర్ విఠల్





**కాకినాడ పెన్ పవర్ మే 10 :** ప్రభుత్వ సర్వజన సామాన్య ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు వేగవంతంగా అందించేందుకు సిబ్బంది, యంత్రాంగం సమిష్టి సహకారం అవసరమని జి జి హెచ్ సూపరింటెండెంట్ డా.విఠల్ అన్నారు. అందుకు అనుగుణంగా ఆసుపత్రి లో సంస్కరణలు చేపట్టారు. ముఖ్యంగా ఆసుపత్రి లో రోగులకు వైద్య సహాయం అందించడంలో కీలకమైన నర్సింగ్ సిబ్బంది సమస్యల పై దృష్టి సారించి వార్డుల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంబంధించి ఒక వేదిక ఏర్పాటు చేసి ఆ వేదిక ద్వారా సమస్యలు,మౌళిక వసతులు, సౌకర్యాలు తదితర అంశాలను తెలుసుకునేందుకుగాను జిజిహెచ్ కాన్ఫెన్స్ హాల్లో నర్సింగ్ హెడ్స్ తో డిప్యూటీ సి.ఎస్.ఆర్.ఎమ్.వో డాక్టర్ వి.వరప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో విభాగాల వారీగా హెడ్ నర్సులు ఎదుర్కొంటున్న, కావలసిన సదుపాయాలు,పరికరాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సూపరింటేండెంట్ డాక్టర్ ఎమ్.పి. ఆర్. విఠల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి పై రోగులకు ఉన్న నమ్మకాన్ని కాపాడుకుంటూ వారికి సత్వర వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత జిజిహేచ్ ఉద్యోగుల అందరిపైన ఉందన్నారు. ఈ క్రమంలో సిబ్బంది సమన్వయం, సహకారం కూడా చాలా అవసరం ఉంసాని అన్నారు. అయితే క్షేత్ర స్థాయిలో సిబ్బంది కొన్ని సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇటువంటి తరుణం నర్సుల సమస్యలు పరిష్కారం చేయగలిగితే వత్తిడిలేని సేవలు అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటేండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ఏ ఆర్ఎమ్ వో డాక్టర్ వై. లావణ్య, నర్సింగ్ సూపరింటేండెంట్ ఎన్. సంధ్యారాణి, గ్రేడ్ -2 సూపరింటెండెంట్ ఫ్లోరెన్స్, హెల్త్ ఇన్ స్పెక్టర్ సువర్ణ రాజు, సార్జెంట్ భీమారావు, సీనియర్ ఎమ్ ఎన్వో నాని తదితరులు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, మే 10:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాల కిట్లను శనివారం జగ్గంపేట మండలం కాండ్రేగుల గ్రామంలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తన పార్టీ కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించి ప్రతి క్రియాశీలక సభ్యులకు ఐదు లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ ఇస్తున్నారన్నారు. ఇది రాష్ట్రంలో గాని దేశంలో గాని ఏ రాజకీయ పార్టీ చేయడం లేదని, ఇంత మంచి కార్యక్రమం తీసుకున్న పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ క్రియాశీలక సభ్యత్వ కిట్లను అన్ని గ్రామాలకు పంపించడం జరిగిందన్నారు.

## అలంకారప్రాయంగా పశువుల నీటితోట్టెలు



**వై రామవరం, పెన్ పవర్, మే 10:** వేసవిలో పశువులు దాహార్తిని తీర్చడం కోసం నిర్మించిన నీటి తొట్టెలు అలంకారప్రాయంగా మారాయని పలువురు అంటున్నారు.

లక్షలాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన పశువుల మంచినీటి తొట్టెలు నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో నిరుపయోగంగా మారాయని పలు అంటున్నారు. ఒక్కొక్క నీటి తొట్టే సుమారు 30 వేల రూపాయల వ్యయంతో నిర్మించారని తెలిపారు. నీటి తొట్టెలు నిర్మించిన, సంబంధిత పంచాయతీ సిబ్బంది పట్టించుకున్న దాఖలాలు లేవు అని ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి గతంలో నిర్మించిన పశువుల మంచినీటి తొట్టెలలో నీరు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా పశువులు దాహార్తిని తీర్చడానికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## అంబటి సూర్యారావు జ్ఞాపకార్ధం మంచినీరు పంపిణీ



**తాళ్ళపూడి, పెన్ పవర్, మే 10:** అంబటి సూర్యారావు జ్ఞాపకార్ధం గోదావరి నీరు త్రాగడానికి వేగేశ్వరపురం గ్రామ ప్రజలకు ఉచితంగా అందజేయబడుతుంది. ఈ సందర్భంగా వేగేశ్వరపురం గ్రామానికి చెందిన అంబటి గనిరాజు, అంబటి కృష్ణ మాట్లాడుతూ వేగేశ్వరపురం నాయకులు కైగాల రాంబాబు, కైగాల శ్రీనివాసరావు సహకారంతో తన తండ్రి అంబటి సూర్యారావు జ్ఞాపకార్ధం గత 15 రోజులుగా వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజలకు గోదావరి నీరు వాటర్ ట్యాంక్ ల అందజేస్తున్నామని తెలియజేశారు. ఈ నేపథ్యంలో మంచినీరు అందిస్తున్న గనిరాజు, కృష్ణలకు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు జన్మదిన వేడుకలు



**తాళ్ళపూడి, పెన్ పవర్, మే 10:** పెద్దేవం గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు జన్మదినం సందర్భంగా సందర్భంగా ఉప సర్పంచ్ తోట రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారు సర్పంచ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు మైలవరపు రాధాకృష్ణ, పట్టపు స్వర్ణ కుమారి, నామా ప్రకాశం, యండపల్లి వీర వెంకట సత్యనారాయణ, కోడి గంగారావు, బెజవాడ వీర్రాజు, వేము రామారావు, చామకూరి సత్యనారాయణ, కేశవరపు సాయి రామ్, పసలపూడి రాజశేఖర్, యండపల్లి కృష్ణార్జునులు, కేశవరపు ఆది శేషు, వేము పోసి ప్రసాద్, తిగిరిపల్లి సుబ్బారావు, బెజవాడ మణికంఠ, నేదురి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సాయన సుబ్బారావుకి సన్మానం



**తాళ్ళపూడి, పెన్ పవర్, మే 10:** పెద్దేవం గ్రామానికి చెందిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా ఎమర్జెన్సీ సభ్యులు సాయన సుబ్బారావుని గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, ఉప సర్పంచ్ తోట రామకృష్ణ, కొందరు గ్రామస్తులు శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట్రావు మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థలో సాయన సుబ్బారావు చేస్తున్న సేవలకు గ్రామం తరపున సన్మానించడం జరిగిందని అన్నారు. తమ సేవలను గుర్తించి సన్మానించిన సర్పంచ్ కి, ఉప సర్పంచ్ కి, గ్రామ ప్రజలకు సాయన సుబ్బారావు కృతజ్ఞతలు తెలిపారు.

# విజయాన్ని చేకూర్చాలని పూజలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,మే 10:** పాకిస్తాన్ పై యుద్ధం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం లోని త్రివిధ దళాలకు ఆశీస్సులు, శక్తినిచ్చి ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని ప్రార్ధిస్తూ తాడేపల్లిగూడెం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లోని దేవాలయాల్లో బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట భీమశంకర్ రావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు కర్రి ప్రభాకర్ బాలాజీ, పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, కో కన్వీనర్ సత్యనారాయణ, తెలుగు దేశం పట్టణ అధ్యక్షులు పట్నాల వెంకట రామ%శీ%, జనసేన అధ్యక్షులు వర్తనపల్లి కాశి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, గరగ ప్రసాద్, ఎస్వి రంగారావు,పట్టణ పూర్వ అధ్యక్షులు ముప్పిడి సురేష్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకటలక్ష్మి, గోక మహాలక్ష్మి తదితరులు స్థానిక ఐదో వార్డు లోని శ్రీనివాస రామాలయంలో పూజలు నిర్వహించారు. స్థానిక భ్రమరాంబికా సమేత మల్లికార్జున ఆలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం 5వ వార్డు శ్రీనివాస రామాలయం వద్ద అన్న ప్రసాద వితరణ చేశారు.

ఈ సందర్భంగా బిజెపి గూడెం నియోజకవర్గం కన్వీనర్ ఈతకోట తాతాజీ, బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు కర్రి ప్రభాకర్ బాలాజీ, బిజెపి తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు దువా శ్రీనివాస్, జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ, మాట్లారు . ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా నాయకులు గోకామహాలక్ష్మి, కసిరెడ్డి నాగ దుర్గ, సన్నిధి లక్ష్మీ దుర్గ, యువ మోర్చా నాయకులు కంచర్ల రాజా, బసవన్న తదితరులు పాల్గొన్నారు.

## హ్యాట్రిక్ సాధించిన ఉంగరాల రాంబాబు

**టీడీపీ పట్టణ అధ్యక్షుడిగా మరోమారు ఉంగరాల రాంబాబు**



**మండపేట. పెన్ పవర్. మే 10 :** టీడీపీ మండపేట పట్టణ అధ్యక్షుడి పదవి మరో మారు కాపు సామాజిక వర్గం నేత ఉంగరాల రాంబాబును వరించింది. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అనుచరుడిగా ఉంటున్న రాంబాబు వైపే తాజా కమిటీల్లోను మొగ్గు చూపారు. పట్టణ అధ్యక్షుడిగా ఈసారి కూడా ఆయన పేరు ప్రకటించారు. దీంతో ఆయన మూడోసారి పార్టీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1982 లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుంచీ పట్టణంలో మూడోసారి పట్టణ దేశం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దాఖలాలు గానీ రికార్డులు గానీ ఏమీ లేవు. సౌమ్యుడు, వివాద రహితుడు, ధర్మరాజుగా పేరు ప్రఖ్యాతులు రాంబాబుకు పట్టణంలో ఉన్నాయి. స్థానిక బ్యాంక్ కాలనీకి చెందిన రాంబాబు పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీలోనే ఉన్నారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చిన పార్టీ మారలేదు. ఎమ్మెల్యే వెంటే నడిచారు. ఎమ్మెల్యే వేగుళ్ల ఆదేశాలను తూచా తప్పకుండా పాటించారు. పట్టణంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా తన నియామకం పట్ల ఎమ్మెల్యే వేగుళ్లకు తన కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముకానీయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రానున్న మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం చేసేదిశగా కృషి చేస్తానన్నారు. రాంబాబు నియామకం పట్ల పట్టణంలో కాపు సంఘం నేతలు, కాపు ప్రముఖులు, టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

## కమిటీల నియామకం త్వరగా పూర్తిచెయ్యాలి



**పార్టీ బలోపేతానికే సంస్థాగత ఎన్నికలు**

**మండపేట.పెన్ పవర్. మే 10 :** పార్టీని బలోపేతం చెయ్యటానికి సంస్థాగత గత ఎన్నికలు దోహదపడతాయని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ మరియు పట్టణ అనుబంధ కమిటీల నియామకం పై పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలతో శనివారం ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా దేశ రక్షణలో ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. దేశం కోసం పోరాడుతున్న ప్రతీ సైనికుడు ఆ భగవంతునితో సమానం అని ఎమ్మెల్యే అన్నారు. రాత్రి అనక పగలనకా ఇండియా బోర్డర్ లో మన సైనికులు కాపలా ఉండబట్టే దేశ ప్రజలంతా ప్రశాంతమైన జీవనం గడుపుతున్నామన్నారు. అనంతరం పట్టణ కమిటీ, అనుబంధ కమిటీల నియామకంపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. ప్రతీ ఒక్కరూ భాద్యతగా పనిచేసి వీలైనంత త్వరగా అన్ని కమిటీల నియామకం పూర్తి చెయ్యాలని పార్టీ నాయకులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి అధికార ప్రతినిధి వాదా ప్రసాదరావు, రాష్ట్ర ఎస్.సి కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి చంద్రశేఖర్, ఆయా వార్డు టీడీపీ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, కార్యదర్శులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాపునాడు నేత పత్తి దత్తుడును పరామర్శించిన ఎపి ఐక్యకాపునాడు అధ్యక్షుడు వాదా ప్రసాదరావు




**మండపేట. పెన్ పవర్.మే 10 :** సింహాచలం క్షేత్రంలో ఏప్రిల్ 30న జరిగిన చందనోత్సవం సందర్భంగా దేవాలయం ఆవరణలో గోడ కూలి మరణించిన సంఘటనలో మృతి చెందిన యువ పారిశ్రామిక వేత్త , విశాఖపట్టణం న్యూ డైమండ్ ఇంటీరియర్స్ అధినేత పత్తి దుర్గాస్వామి నాయుడు తండ్రి కాపు ఉద్యమనేత పత్తి దత్తుడును ఎపి ఐక్యకాపునాడు అధ్యక్షుడు వాదా ప్రసాదరావు, న్యాయవాది టివి గోవిందరావు లు శనివారం పరామర్శించారు. అంబాజీపేటలోని కొర్రపాటి వారి పాలెంలో పత్తి నాయుడు నివాసానికి వెళ్లి దుర్గా స్వామి నాయుడుకు నివాళులు అర్పించారు. చందనోత్సవం వేడుకల్లో ఎనిమిది మంది మృతి చెందిన విషయం విదితమే. ఈ సంఘటనలో కొర్లపాటి వారి పాలెంకు చెందిన పత్తి దుర్గా స్వామి నాయుడు(32) మృతి చెందారు. కాగా ఈ సంఘటన జరిగినప్పుడు సింహాచలం దేవస్థానం అనువంశిక చైర్మెన్ కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు దేవాలయంలో ఉన్నప్పటికీ సంఘటనా స్థలానికి రాలేకపోవడం, మృతుల కుటుంబాలను మానవతా దృక్పధంతో పరామర్శించేందుకు రాలేకపోవడం అమానుషమని ఎపి ఐక్య కాపునాడు అధ్యక్షులు వాదా విమర్శించారు.

## కలువల చే శ్రీ ఉమా రామేశ్వర స్వామికి అభిషేకాలు



**పెనుమంట్ర, పెన్ పవర్, మే 10 :** మండలంలోని సత్యవరంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా రామేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా శనివారం స్వామివారికి కలువ పుష్పములుచే అభిషేకం చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు మిరియాల వెంకట శ్రీనివాస్ తెలిపారు. సత్యవరం చెందిన భక్తులు గుడిమెట్ల వెంకట నాగ సూర్య బాపిరెడ్డి, మల్లిడి జనార్ధన సాయి సూర్యనారాయణ రెడ్డి కలువ పువ్వులచే అభిషేకం చేశారు. అర్చకుల కొండవీటి సాయి ఆధ్వర్యంలో ఈ అభిషేకాలను నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

## శ్రీ కాశీ అన్నపూర్ణ దేవి సేవా సంస్థ ద్వారా ఆర్థిక సాయం



**రావులపాలెం పెన్ పవర్ మే 10:** ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు తన వంతు సాయం గా సహాయాన్ని అందిస్తున్న సంస్థ శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ రావులపాలెం గ్రామానికి చెందిన ఆకుల లోవరాజు (జర్నలిస్టు) ఇటీవల మోటార్ సైకిల్ యాక్సిడెంట్ జరిగి కుడి కాలికి తీవ్ర గాయాలు అవ్వడంతో అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో కాలికి మూడు చోట్ల ఆపరేషన్ జరిగి చికిత్స పొందుతున్నాడు. లోవరాజు కుటుంబానికి ఆర్థిక సాయం చేసేందు శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ ముందుకొచ్చి శనివారం సంస్థ సభ్యులు రూ 12500 రూ, చెక్ ను లోవరాజు పెదనాన్న పెద్దమ్మ ఆయన గండు నాగేశ్వరరావు, వెంకటలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా సేవా సంస్థ సభ్యులకు లోవరాజు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొలుగూరి వీర వెంకట సత్యనారాయణ రెడ్డి(సతీష్), పడాల సోమిరెడ్డి, వెలగల సత్యనారాయణరెడ్డి,బొక్కా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ స్వామి ఆలయ సన్నిధిలో డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి

**స్వామివారి అన్నదాన పథకానికి 1,11,116 రూపాయలు విరాళం**






**ఆత్రేయపురం పెన్ పవర్ మే 10:** కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న పురాతనమైన దేవాలయాన్ని శనివారం సింహాచలం డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. శేరిలింగంపల్లి కి చెందిన బల్ల వీరభద్రం సరిత దంపతులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ సన్నిధిలో నిర్వహించే అన్నదాన పథకానికి1,11,116 రూ, విరాళంగా అందించారు. వీరిని ఆలయ అర్చక స్వాములు ఖండవల్లి సీతారామచార్యులు, వాడపల్లి శేషాచార్యులు, స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు అవధాని వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారి ఏ శ్రీనివాస్ స్వామివారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు.

## “విశాఖపట్నం చరిత్ర” పుస్తక ఆవిష్కరణ



**కాకినాడ.పెన్ పవర్ మే 10 :**స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రముఖ రచయిత ర్యాలి ప్రసాద్ రచించిన “విశాఖపట్నం చరిత్ర” పుస్తక ఆవిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ మరియు ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి శ్రీమతి లక్ష్మీరాజ్యం దంపతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శేషారెడ్డి మాట్లాడుతూ ఈనాటి తరానికి విశాఖపట్నం ప్రాచీన కాలం నుండి విశిష్టతను తెలిపేది ఈ విశాఖపట్నం చరిత్ర పుస్తకమని, నేటి సోషల్ మీడియా కాలంలో పుస్తక పఠనం చాలా తగ్గిందని, తిరిగి యువత మన ప్రాంతం చరిత్రను తెలుసుకోవాలని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఎన్.బుచ్చిరెడ్డి మాట్లాడుతూ చరిత్ర రచనలు చేయడం రాబోయే తరాలకు చాలా అవసరమని రచయిత ర్యాలి ప్రసాద్ ఆ పనిని చేస్తున్నారని అభిప్రాయ పడ్డారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త తాడి మాచారెడ్డి మాట్లాడుతూ సమాజం చరిత్రను ఆసక్తిగా చదివే విధంగా రచయిత ఈ పుస్తక రచన చేశారని అభిప్రాయ పడ్డారు.రచయిత ర్యాలి ప్రసాద్ మాట్లాడుతూ గౌతమ బుద్ధుని కాలం నుండి విశాఖపట్నం చారిత్రకంగా తన ప్రత్యేకతను చాటుకుంటూ వస్తుందని, ఆ చరిత్ర నేటి తరానికి అందించాలని ఈ పుస్తకం రచించినట్లు తెలియజేశారు. అనంతరం రచయిత ర్యాలి ప్రసాదును ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్. సూర్య భాస్కర్,టివివి సత్యనారాయణ,కె.రామరాజు, వడిశెట్టి భాస్కర రెడ్డి, పలువురు సాహిత్యాభిమానులు, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## జిజిహెచ్ లో అందుబాటులోకి అదునాతన యునైటెడ్ సిటీ స్కాన్

- ప్రారంభించిన సూపరింటెండెంట్ విఠల్





**కాకినాడ.పెన్ పవర్ మే 10 :**కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో యస్.ఎల్.డయాగ్నెసెస్, పబ్లిక్ అండ్ ప్రయివేట్ భాగస్వామ్య పద్ధతి నిర్వహించ బడుతున్న సిటీ స్కానింగ్ సెంటర్లో శనివారం అదునాతన మైన న్యూ యునైటెడ్ సిటీ స్కాన్ 80 స్లయిసెస్ యంత్రాన్ని ఆసుపత్రి సూపరింటేండెంట్ డాక్టర్ ఎమ్. పి.ఆర్ విఠల్ చేతులు మీదుగా ప్రారంభించి రోగులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎస్. ఎల్ డయోగ్నిసిస్ నిర్వహణలో కేవలం 16 స్లీసెస్ మాత్రమే ఉండేదాని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంకేతికత పరుగులు పెడుతున్న తరుణంలో ఇంకా పాతకాలం నాటి సిటీ యంత్రాన్ని తొలగించి అదునాతన మైన యంత్రాన్ని ఎస్. ఎల్. డయాగ్నెసెస్ సంస్థ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ నూతన సిటీ స్కాన్ ద్వారా ఖచ్చితమైన రోగనిర్ధారణ సులభతరం అవుతుందని తెలిపారు. గుండె కు సంబందించిన రక్త నాళాల పని తీరును కూడా నిర్ధారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కేవలం పెద్ద ప్రయివేట్, కార్పొరేట్ ఆసుపత్రులలో మాత్రమే ఉండే యునైటెడ్ సిటీ స్కానర్ 80 స్లీసెస్ మిషన్ ఇపుడు కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు అందుబాటులోకి రావడం మంచిపరిణామం అన్నారు. క్లారిటీ, క్వాలిటీ కలిగిన ఈ సిటీ స్కానర్ మూలంగా రోగులకు బహుళ ప్రయోజనాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటేండెంట్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## దేశ రక్షణ కోసం ప్రాణత్యాగంచేసిన వీర జవాన్లు దేశానికి గర్వకారణం

- వీర మరణం పొందిన జవాన్ల విగ్రహాలను ఏర్పాటు చేయాలి
- జమ్మలమడక నాగమణి



**కాకినాడ.పెన్ పవర్ మే 10 :**భారత్–పాకిస్తాన్ సరిహద్దులో జరిగిన కాల్పుల్లో వీరమరణం పొందిన భరతమాత ముద్దుబిడ్డ శ్రీ సత్యసాయి జిల్లాలోని గోరంట్ల మండలం,కళ్ళి తాండ గ్రామానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం తనను ఎంతో కలచివేసింది అని రాష్ట్ర వైసీపీ మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లు దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. మురళి నాయక్ చేసిన త్యాగం భారతజాతి మరిచిపోదని ప్రభుత్వం దేశం కోసం ప్రాణాలర్పించిన జవాన్ల త్యాగానికి గుర్తుగా వారి వారి స్వస్థలాలలో వారి విగ్రహాలను ఏర్పాటు చేసి వారిని గౌరవించాలని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి ఆమె తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

# ముస్లిం మద్రసలో సమ్మర్ క్యాంపు

**కాకినాడ.పెన్ పవర్ మే 10:** వేసవి సెలవుల్లో ముస్లిం పిల్లల ఉజ్వల భవిష్యత్తు, మంచి క్రమ శిక్షణ కోసం కాకినాడ నగర మసీదు కమిటి అధ్యక్షులు, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో కాకినాడ జగన్నాధపురంలోని మదర్శ ఇస్లామియా అహ్మదియా హాస్టల్లో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ఘనంగా ముగిసింది.శనివారం ఉదయం సమ్మర్ క్యాంప్ ముగింపు సందర్భంగా మసీదు కమిటి అధ్యక్షులు ఖాదర్లీ ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ప్రముఖ వ్యాపారవేత్త బషీర్ పాల్గొని సమ్మర్ క్లాస్లకు హాజరైన పిల్లలకు సర్టిఫికెట్స్,ప్రోత్సహక బహుమతులను అందజేసారు. ఈ సందర్భంగా మసీదు ఇమామ్ ప్రభుత్వ ఖాజీ షేక్ గౌస్ ముహయుద్దీన్ హబీబీ మాట్లాడుతూ గత నెల 30వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు మొహిఏ మిల్లత్ దీనీ తాలీమ్ ఓర్ తర్బియతీ సమ్మర్ క్యాంప్ ను ఉదయ 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్యాంప్ దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొని ఈ సమ్మర్ క్లాస్లను సద్వినియోగం చేసుకొవడం జరిగిందన్నారు. ఈ క్యాంప్కు తమపిల్లలను పంపించిన తల్లిదండ్రులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మస్జిద్ అధ్యక్షులు ఖాదర్ ఆలీఖాన్ మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంప్ నేర్చుకున్న విషయాలను విద్యార్థులు ఎప్పటికి మరవకుండా ఇంటిలో కూడా పాఠనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటి సభ్యులు అబ్దుల్ మహబూబ్ బాషా, ఎండి అన్సర్, ఎ.హెచ్.కె.దుర్రానీ, షేక్ అజీవుద్దీ, అబ్దుల్ ఖాదరీ జిలానీ, ఎం.ఆర్.హెచ్.కె. దుర్రానీ, ఇషాక్ జీనాతుల్లాఖాణ్, లాల్ మహ్మద్ అలీషా,షేక్ కశీం, షేక్ సందాని, షేక్ షామ్మిల్లా, ఎండి ముజీబులాఖాన్, రోటరీయన్ అహ్మద్, నాయకులు అన్సరీ, తదితరులు పాల్గొన్నారు.



## మోడీకి యుద్ధాన్ని ఎదుర్కొనే శక్తిని, ఆరోగ్యాన్ని ఇవ్వాలని ప్రత్యేక పూజలు.





**కిర్లంపూడి, పెన్ పవర్,మే 9 :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి యుద్ధాన్ని ఎదుర్కునే శక్తిని ఆరోగ్యాన్ని ప్రసాదించాలని పలు ఆలయాల్లో బిజెపి నాయకులు



ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కిర్లంపూడి వన దుర్గాదేవి ఆలయంలోను, రామకృష్ణాపురం శ్రీరాముడు ఆలయంలోనూ, తొలి తిరుపతి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు భజనలు చేసి భారత్, పాకిస్తాన్ ల మధ్య యుద్ధం జరుగుతున్న దృష్ట్యా ప్రధాని నరేంద్ర మోడీకి మంచి ఆరోగ్యంతో పాటు యుద్ధాన్ని ఎదుర్కొనే శక్తిని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వర రావు, కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు, గోనేడ ఎంపీటీసీ, బిజెపి నాయకులు అల్లు శివరామకృష్ణ, కోనేటి శ్రీనివాసరావు,గొడే లక్ష్మి,, మంగతాయారు, పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరవీరుడి కి అశ్రునివాళి

బంజారా బజారంగి బేరి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**టీ నర్సాపురం,పెన్ పవర్,మే 10:**పాక్ భారత్ సరిహద్దుల్లో జరుగుతున్న సింధూర్ యుద్ధంలో వీరమరణం పొందిన ఎం మురళి నాయక్ కు కృష్ణాపురం గ్రామంలో బంజారా భజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో అమరవీరుడికి అశ్రునివాళి పేరుతో కొవ్వొత్తుల ర్యాలీనినిర్వహించారు.ఈసందర్భంగా సంఘ అధ్యక్షులు జరభల చందా నాయక్ మాట్లాడుతూ యుద్ధభూమిలో పోరాడుతూ వీరమరణం పొందిన మురళి నాయక్ ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచి ఉండి, యువతకు స్ఫూర్తిని కలిగిస్తూనే ఉంటాడని మురళి నాయక్ ప్రాణత్యాగాన్ని ఈ దేశం ఎప్పటికీ మర్చిపోదు అన్నారు.సంఘ ప్రధానకార్యదర్శిభూక్యావేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ పాక్ దుష్ట మూకలతో వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యంలో ఆత్మస్థైర్యం నింపడానికియావత్ దేశప్రజలుఏకమైసైన్యానికిఅండగా నిలవాలనికోరారు.భారతదేశం ఎప్పటికీప్రపంచశాంతినేకోరుకుంటుందని, కానీ దేశ సరిహద్దులు దాటి అమాయకప్రజలప్రాణాలను బలితీసుకుంటున్నతీవ్రవాదులకు గట్టిగా బుద్ధి చెబుతుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా తీవ్రవాదులను మట్టుపెట్టి, ప్రపంచ శాంతిని నెలకొల్పడానికి ప్రపంచ దేశాలన్ని ఏకం కావాలని అన్నారు.మాజీ గ్రామ సర్పంచ్



జరభల పూర్ణయ్య మాట్లాడుతూ దేశంకోసంపోరాడుతూయుద్ధభూమిలోనే అమరవీరులైన మురళి నాయక్ లాంటి సైనికుల ప్రాణాలకు విలువ కట్టలేమని, వారి కుటుంబాలకు ఎంత చేసినా అది తక్కువేనని అన్నారు. భవిష్యత్తు తరం సైనిక రంగాన్ని ఎంచుకోవడానికి,వారికుటుంబాలకు భరోసానివ్వడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి కుటుంబాలకు అండగా నిలవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో, భూక్యా రాంబాబు. భూక్యా భిగన్నాధం. భూక్యా రామప్రసాద్. భూక్యా రాములు. భూక్య పోతురాజు. ధరవత్ కిషోర్. తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం:



**టి నరసాపురం,పెన్ పవర్,మే 10:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పొందు పరచిన అంశాలు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుఘోరంగావిఫలమయ్యాయని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ( బికెఎంయు) ఏలూరు జిల్లా కార్యదర్శికు ంచెవసంతరా వువిమర్శించారు .టి.నర్సాపురంపంచాయతీలోనిగండిచెరువు లో పనిచేస్తున్న ఉపాధి కూలీల సమస్యలనుశనివారంఅడిగితెలుసుకు న్నారు.ఈసందర్భంగాఆయనమాట్లాడుతూకేంద్రరాష్ట్రప్రభుత్వాలు ఉపాధి హామీపథకంకునిధులుతగ్గించిపథకాన్నినిర్వీర్యంచేయడానికికుట్రలుచేస్తున్నాయని విమర్శించారు. ఉపాధి కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి ఉపాధి కార్మికుడికిసంవత్సరానికి 200రోజులుపనిదినాలుకల్పించి,రోజుకి రూ 700/- కనీస కూలీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎండలో పనిచేస్తున్న కార్మికులకు టెంట్లు ఏర్పాటు చేసి,త్రాగునీరు, మజ్జిగ తో పాటు మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలి అన్నారు. మహిళా కూలీలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తాడిగడప జయరాజు, వీరంకి వెంకట్రావు,పులిసత్యనారాయణ, కొండపల్లి మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువుల ధరలను అదుపులో ఉంచాలి

జిల్లా పౌరసరఫరాఅధికారి రుద్రరాజు సత్యనారాయణ రాజు



**కాకినాడ.పెన్ పవర్ మే 10 :**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు ధరల నియంత్రణ పై జిల్లాలో గల పప్పు దినుసుల వర్తకులు, కిరాణా మర్చంట్ అసోసియేషన్, బియ్యం వ్యాపారస్తులు హెూల్సేల్ రిటైల్ వర్తకులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్స్ మరియు పౌరసరఫరా సిబ్బందితో కలిసి సమావేశం నిర్వహించడం జరిగినది. సమావేశమునకు జిల్లాలో గల నిత్యవసర వస్తువుల సంబంధించిన వ్యాపారస్తులందరూ కూడా హాజర య్యారు.భారతదేశ ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ధరలను అదుపులో పెట్టుటకు దిశా నిర్దేశం చేసారని ప్రతిరోజు అన్ని నిత్యవసర వస్తువుల ధరలపై పర్యవేక్షణ చేయుచున్నారని ఇందు విషయమై జిల్లాలో ప్రైస్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి ఉన్నామని తెలిపారు.ఈరోజు ఉన్న ధరలు గత వారం ఉన్న ధరలను, నెల క్రిందట అదే విధంగా సంవత్సరం కిందట ఉన్న ధరలను అన్ని కూడా కూలంకుశంగా మీటింగ్లో చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఎప్పటికప్పుడు ధరలను అదుపులో పెట్టుటకు సూచనలు ఇస్తున్నారని రాష్ట్ర కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిన్న రాష్ట్రవ్యాప్తంగా అధికారులకు తెలియజేశారని జిల్లా పౌర సరఫరా అధికారి ఆర్ సత్యనారాయణ రాజు తెలియజేశారు. కాకినాడ జిల్లాలో గల ప్రజలు ధరల విషయంలో ఏ విధమైన ఇబ్బంది పడకుండా ప్రతి వ్యాపారస్తులు నిత్యవసరవస్తువులను సరసమైన ధరలకు అందుబాటులో ఉంచాలని జిల్లా పౌర సరఫరా అధికారి రుద్రరాజు సత్యనారాయణ రాజు తెలియజేశారు.

## ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయంలో వీర జవాన్ మురళి నాయక్ కు ఘననివాళి.



**కాకినాడ.పెన్ పవర్ మే 10 :**భారత్–పాకిస్తాన్ సరిహద్దులో జరిగిన కాల్పుల్లో పాకిస్తాన్ సైన్యం జరిపిన దాడిలో వీరమరణం పొందిన భరతమాత ముద్దుబిడ్డ శ్రీ సత్యసాయి జిల్లాలోని గోరంట్ల మండలం, కళ్ళి తాండ గ్రామానికి చెందిన మురళి నాయక్ కి ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయంలో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ అనుచరులు మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లు దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. మురళి నాయక్ చేసిన త్యాగం మరిచిపోలేని ఘట్టమని, ఆయన కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు.మురళి నాయక్ త్యాగానికి పుష్పాంజలి సమర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించి,ఆయన సాహసం మరియు వీరత్వాన్ని స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస్ (బున్ని), ఆఫీస్ ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి,న్యూటన్ ఆనంద్,గింజాల శ్రీనివాస్,చింతపల్లి అర్జున్,బండి నరేంద్ర, ముత్యాల అనిల్, యాళ్ల చక్రవర్తి, బర్ల శ్రీనివాస్, సూరిబాబు,కళ్యాణి రమేష్, రవి, నాని వాసు, వంశీ,తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూకే లో ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు




**కాకినాడ. పెన్ పవర్ మే 10 :**జెఎన్ యుకె ప్రాంగణం అలూమ్ని ఆడిటోరియం నందు విశ్వవిద్యాలయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్ కె. ప్రసాద్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయగా రెక్టార్ ప్రొ.కెవి. రమణ అధ్యక్షత వహించారు. యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి. శ్యామ్కుమార్, ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్స్ సెక్రటరీ డా.జి.పి.రాజు కో–ఆర్డినేటర్లుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్క. ప్రసాద్ మాట్లాడుతూ జాతీయస్థాయి క్రీడాపోటీలు మరియు ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్లలో జెఎన్టియుకె విద్యార్థులు సాధించిన విజయాలకు గుర్తుగా నేడు విశ్వవిద్యాలయ క్రీడా దినోత్సవ వేడుకలు గుర్తుండిపోయే రోజు అని పేర్కొన్నారు. విద్యార్థులు ముఖ్యంగా విద్యతో పాటు మంచి అభిరుచులు, క్రీడలలో ఉత్తేజంగా ఉంటే వ్యక్తిత్వ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. మన లక్ష్యాలను చేరుకునేందుకు క్రీడలు ఒక అద్భుతమైన అవకాశమని, క్రీడలలో పాల్గొనడం ద్వారా మనం సహచరులకు, స్నేహితులకు, ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. శారీరక దృడత్వానికి, మానసిక ఒత్తిడిని నుండి బయటపడేందుకు క్రీడలు దోహదపడతాయని, క్రీడల ద్వారా మన జీవిత గమనం మారుతుందన్నారు. క్రీడలతో మన వైఖరి, నడవడిక సానుకూల ధోరణి వైపు మారుతుందని విద్యార్థులకు సూచించారు. విద్యలో రాణించాలనుకునే విద్యార్థులు క్రీడల్లో పాల్గొనట్లయితే ఇంకా బాగా రాణించగలరన్నారు. క్రీడల ద్వారా క్రీడాస్ఫూర్తి అలవడడం, మనస్తత్వం మారడంతో పాటు మేనేజ్మెంట్ స్కిల్స్ పెంపొందుతాయన్నారు. క్రమశిక్షణ, ప్రేరణతో విద్యార్థులను క్రీడలలో ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న వ్యాయామ అధ్యాపకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.రెక్టార్ ప్రొ. కెవి.రమణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రీడలలో పాల్గొనడం ద్వారా వారిలో క్రీడా స్ఫూర్తి, అంకితభావం, ధృడసంకల్పం, క్రమశిక్షణ అలవడుతుందన్నారు. తద్వారా వారు జీవితంలో ఉన్నత శిఖరాలనుఅధిరోహించవచ్చునన్నారు.ముందుగా పాకిస్తాన్తో జరుగుతున్న యుద్ధంలో అమరులైన భారతదేశానికి చెందిన వీర జవాన్ల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. అనంతరం యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి.శ్యామ్కుమార్ 2024–2025 విద్యాసంవత్సరంలో విశ్వవిద్యాలయం తరపున నిర్వహించిన క్రీడలలో పాల్గొన్న క్రీడకారుల వివరాలు, జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొన్న వారి వివరాలతో పాటు వార్షిక నివేదికను సభాముఖంగా తెలియజేశారు.జెఎన్టియుకె యూనివర్శిటీ తరపున జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు, విజేతలకు సర్టిఫికెట్లతో పాటు నగదు బహుమతిని అందజేయడంతో పాటు వివిధ క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, ఫిజికల్ డైరెక్టర్లకు, కోచ్ మరియు మేనేజర్ లకు అతిథులు సర్టిఫికెట్లను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.క్రీడా దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించినందుకు గాను స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా. జి. శ్యామ్కుమార్, ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్స్ సెక్రటరీ డా.జి.పి. రాజు మరియు వ్యాయామ అధ్యాపకులకు, సిబ్బందికి ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్.ప్రసాద్ అభినందనలుతెలియజేశారు.ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్స్ సెక్రటరీ డా.జి.పి.రాజు కార్యక్రమానికి వందన సమర్పణ గావించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, మాజీ ఉపకులపతులు, సీనియర్ ప్రొఫెసర్లు, బోధన, బోధనేతర సిబ్బంది, జెఎన్టియుకె మరియు అనుబంధ కళాశాలల వ్యాయామ అధ్యాపకులు, క్రీడాకారులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు

- డి.ఎమ్.ఇ డాక్టర్ డి.వి.వి. ఎల్ నరసింహం





**కాకినాడ. పెన్ పవర్ మే 10 :**వైద్య రంగంలో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకుని ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని డి.ఎమ్.ఇ డాక్టర్ డి.వి.వి. ఎల్ నరసింహం పేర్కొన్నారు. శనివారం జిజిహెచ్ ప్రాంగాణం లోని ఆర్థోపెడిక్ విభాగం సెమినార్ హాల్లో ఆర్థో పెడిక్ విభాగం నిధులు సుమారు 2.82 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డ్ ఇంటరాక్టీవ్ టి.వి ని డి.ఎమ్.ఇ నరసింహం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు సులభంగా పాఠ్యాంశాల బోధనకు ఉపయోగపడుతుందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వైద్య రంగంలో కూడా పెను మార్పులు వస్తున్నాయని తెలిపారు.కాలంతో పోటీపడి అనుకున్న లక్ష్యాలను అధిగమించేందుకు విద్యార్థులకు ఆధునిక టెక్నాలజీ అందుబాటులోనికి తెచ్చిన ఆర్థో పెడిక్ విభాగాధిపతి, సూపరింటేండెంట్ డాక్టర్ విఠల్ ను ఆయన అభినంధించారు. ఈ సందర్భంగా ఆర్థో పెడిక్ విభాగాధిపతి, జిజి హెచ్ సూపరింటేండెంట్ డాక్టర్ విఠల్ మాట్లాడుతూ డిజిటల్ బోర్డ్ ఇంటరాక్టీవ్ టి.వి ద్వారా అదునాతన విధానంలో వైద్య విద్యార్థులకు బోధనలు నిర్వహించడం జరుగుతుందని అలానే శస్త్ర చికిత్స విధానం ద్వారా అవగాహన,అనుభవాలు అందజేయడాని అవకాశం ఉంటుందని తెలిపారు.ఆపరేషన్ థియేటర్ ను అనుసంధానం చేసి క్లిష్ట మైన, అరుదైన కేసుల పై జూనియర్ వైద్యులకు శిక్షణ తరగతులు బోధించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రంగరాయ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాళ్ళు డాక్టర్ శశి,డాక్టర్ పి. ఉమా మహేశ్వ రరావు,డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్. పి. యశోదమ్మ, ఏ.ఆర్.ఎమ్.వో డాక్టర్ వై. లావణ్య, ఆర్థో పెడిక్ ఫాకల్టీస్, పి. జి. వైద్యులు ఉన్నారు.

# కిర్లంపూడిలో ఘనంగా తల్లికి వందనం.





**కిర్లంపూడి, పెన్ పవర్,మే 9:** మండల కేంద్రమైన కిర్లంపూడి 1 అంగన్వాడీ సెంటర్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లికి వందనం కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని తల్లులతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడమే కాకుండా, పిల్లలతో తల్లులకు పాదాభివందనం కార్యక్రమం వహించారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల తల్లితండ్రుల పట్ల,చిన్న తనం నుండి పిల్లలకు గౌరవభావం పెరుగుతుందని పలువురు తల్లులు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సిహెచ్ రత్నం, బి సూర్యావతి, సిహెచ్ రాణి,పి ప్రభావతి, పి మంగయమ్మ, జి గంగాభవాని, షేక్ హసీనా బేగం,ఎం నూక రత్నం, అధిక సంఖ్యలో తల్లులు పాల్గొన్నారు.

# పెనుమంట్ర గ్రామ టిడిపి అధ్యక్షుడుగా గంట వాసు

- టీడీపీ నాయకులు అభినందనల వెల్లువ



**పెనుమంట్ర, పెన్ పవర్, మే-10:** పెనుమంట్ర గ్రామ టిడిపి అధ్యక్షుడిగా గంటా వాసు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు వాసును మండల టిడిపి అధ్యక్షుడు తమనంపూడి శ్రీనివాస్ రెడ్డి (బుల్లా) ఆధ్వర్యంలో శుక్రవారం టిడిపి నాయకులు పూలదండలు శాలువ కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గంట వాసు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమంలో దూసుకు పోతుందని అన్నారు. గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులు అందరికీ చేరేలా పనిచేస్తానని అన్నారు. తమను గ్రామ అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు తెలుగు తమ్ములందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కర్రీ అచ్యుత రామారెడ్డి, చింతా రామకృష్ణ, వెలగల బుల్లి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వనంపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జయంతి వేడుకలు



**పెనుమంట్ర, పెన్ పవర్, మే-10:**మండలంలో నెగ్గిపూడి గ్రామ పరిధిలో ఉన్న చిన్న అంతర్వేదిగా ప్రసిద్ధిగాంచిన వనంపల్లి శ్రీ లక్ష్మీనరసింహాస్వామి వారి జయంతి సందర్భంగా ఆలయంలో ఆదివారం ఉదయం నుండి అభిషేకములు జరుగునని ఆలయ అర్చకులు తోలేటి రాంబాబు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి జయంతి సందర్భంగా లక్షపుష్పార్చన మరియు తులసి పత్రిపూజ మరియు శాంతి కళ్యాణము మరియు సుదర్శనహెూమము జరుగునని తెలిపారు. కావున యావన్నమంది భక్తులు శ్రీ స్వామివారి సేవలో తరించి తీర్ధ ప్రసాదములు స్వీకరించవలిసినదిగా రాంబాబు కోరారు.

# శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

**పెద్దాపురం, పెన్ పవర్, మే 10 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు పదిహేను వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 2,05,750, అన్నదాన విరాళాల ద్వారా రూ. 76,031, కేశఖండన ద్వారా రూ. 8,840 తులాభారం ద్వారా రూ. 700, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 24,690, మొత్తం రూ. 3,16,011 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం, అలాగే వేసవి దృష్ట్యా మజ్జిగ పంపిణీ చేశామని, సుమారు మూడు మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# టాటా ఎలక్ట్రానిక్స్ మెగా జాబ్ మేళాకు విశేష స్పందన.

**31 మంది ఎంపిక, నియామక పత్రాలు అందజేత.**

**కె గంగవరం పెన్ పవర్ మే 10:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నిరుద్యోగాన్ని రూపుమాపే ఉన్నత ఆశయంతో "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" ఆధ్వర్యంలో శనివారం రామచంద్రపురం వివిఎమ్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ప్రముఖ సంస్థ టాటా ఎలక్ట్రికల్స్ వారితో నిర్వహించిన మెగా జాబ్ మేళా కు నిరుద్యోగులు తరలివచ్చారు. ప్రఖ్యాత టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీ హెచ్ఆర్లు మేజర్ సరిత, దీపిక, శాంతిల్ లు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. అనంతరం అభ్యర్థుల యొక్క స్కిల్ నైపుణ్యత గుర్తించేందుకు పరీక్ష నిర్వహించారు. పరీక్షలో ఎంపికైన 31 మంది మహిళలకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ప్రప్రదముగా ప్రముఖ టాటా ఎలక్ట్రానిక్స్ వారి (బెంగళూరు సమీపంలోని –హెూసూరు) వారితో మెగా జాబ్ మేళా నిర్వహించామన్నారు. ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, డిప్లొమా చదివిన వారు, 18 నుంచి 25 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారినే అప్రెంటిస్షిప్ కు ఎంపిక చేసామన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ టాటా ఎలక్ట్రికల్స్ యాజమాన్యంతో మాట్లాడి కోనసీమ జిల్లాలో ఈ మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రముఖ టాటా ఎలక్ట్రికల్స్ ఇంటర్వ్యూలో ఎంపిక అయిన వారికి మొదట అప్రెంటిస్షిప్ శిక్షణ ఇచ్చి ఆ శిక్షణా కాలంలో స్టైపండు ఇస్తారన్నారు. శిక్షణానంతరం పర్మినెంట్ ఉద్యోగాలు ఇస్తారని వెల్లడించారు. టాటా ఎలక్ట్రానిక్స్ ఎం ఎన్ సి కంపెనీ హెూసూరులో వెయ్యి ఎకరాలకు పైగా విస్తీర్ణంలో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో, వసతులతో ఏర్పాటు చేయబడిందన్నారు. మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి ఎంపిక చేశారని తెలిపారు.శిక్షణ కాలంలో ఉచిత భోజనం,రవాణా ఇతర సదుపాయాలన్నీ కల్పిస్తారు అన్నారు. ఈ కంపెనీలో ఉద్యోగం సంపాదించిన వారందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని సత్యం ఆశాభావం వ్యక్తం చేశారు.



# మెరుగైన వైద్య సేవలందించేందుకు సమిష్టి సహకారం అవసరం

- జిజిహెచ్ సూపరింటెండెంట్
- డా.ఎమ్.పి.ఆర్ విఠల్





**కాకినాడ పెన్ పవర్ మే 10 :**ప్రభుత్వ సర్వజన సామాన్య ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు వేగవంతంగా అందించేందుకు సిబ్బంది, యంత్రాంగం సమిష్టి సహకారం అవసరమని జి జి హెచ్ సూపరింటెండెంట్ డా.విఠల్ అన్నారు.అందుకు అనుగుణంగా ఆసుపత్రి లో సంస్కరణలు చేపట్టారు. ముఖ్యంగా ఆసుపత్రి లో రోగులకు వైద్య సహాయం అందించడంలో కీలకమైన నర్సింగ్ సిబ్బంది సమస్యల పై దృష్టి సారించి వార్డుల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంబంధించి ఒక వేదిక ఏర్పాటు చేసి ఆ వేదిక ద్వారా సమస్యలు,మౌళిక వసతులు, సౌకర్యాలు తదితర అంశాలను తెలుసుకునేందుకుగాను జిజిహెచ్ కాన్ఫెన్స్ హాల్లో నర్సింగ్ హెడ్స్ తో డిప్యూటీ సి.ఎస్.ఆర్.ఎమ్.వో డాక్టర్ వి.వరప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో విభాగాల వారీగా హెడ్ నర్సులు ఎదుర్కొంటున్న, కావలసిన సదుపాయాలు,పరికరాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సూపరింటేండెంట్ డాక్టర్ ఎమ్.పి. ఆర్. విఠల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి పై రోగులకు ఉన్న నమ్మకాన్ని కాపాడుకుంటూ వారికి సత్వర వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత జిజిహేచ్ ఉద్యోగుల అందరిపైన ఉందన్నారు. ఈ క్రమంలో సిబ్బంది సమన్వయం, సహకారం కూడా చాలా అవసరం ఉంసాని అన్నారు.అయితే క్షేత్ర స్థాయిలో సిబ్బంది కొన్ని సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇటువంటి తరుణం నర్సుల సమస్యలు పరిష్కారం చేయగలిగితే వత్తిడిలేని సేవలు అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటేండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ఏ ఆర్ఎమ్ వో డాక్టర్ వై. లావణ్య, నర్సింగ్ సూపరింటేండెంట్ ఎన్. సంధ్యారాణి, గ్రేడ్ –2 సూపరింటెండెంట్ ఫ్లోరెన్స్, హెల్త్ ఇన్ స్పెక్టర్ సువర్ణ రాజు, సార్జెంట్ భీమారావు, సీనియర్ ఎమ్ ఎన్వో నాని తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్... దాడుల్లో హతమైన ఉగ్రవాదులు వీరే!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడికి ప్రతికారంగా మే 7వ తేదీ తెల్లవారుజామున 1:05 నుంచి 1:30 వరకూ పాక్, పీఓకే లోని ఉగ్రశిబిరాలపై భారత సైన్యం విరుచుకుపడిపోయింది. కేవలం 25 నిమిషాల్లో 9 ఉగ్రశిబిరాలు, 100కు పైగా ఉగ్రమూకల నాశనం జరిగింది. ఈ సమయంలో ఆ దాడుల్లో మరణించిన ఉగ్రవాదుల పేర్లు బయటకు వచ్చాయి.అవును... కేవలం 25 నిమిషాల వ్యవధిలో దాదాపు 970 కి.మీ. విస్తీర్ణంలో 100మందికి పైగా ఉగ్రమూకలను భారత సైన్యం మట్టుబెట్టింది. ఈ స్థాయిలో దత్తపుత్రుల చావు వార్త విని పాక్ విలవిల్లాడింది! ఈ సమయంలో.. ఆ దాడుల్లో మరణించిన ఉగ్రవాదుల పేర్లు తెరపైకి వచ్చాయి. వారంతా లష్కరే తోయిబా, జైషే మహ్మద్ సంస్థలకు చెందిన కీలక వ్యక్తులుగా చెబుతున్నారు.

భారత దాడుల్లో మరణించిన అనేక మంది ఉగ్రవాదుల్లో ప్రస్తుతం ఐదుగురు పేర్లు బయటకు రాగా.. లష్కరే తోయిబాకు చెందిన వారు ముగ్గురు, జైషే మహ్మద్ గ్రూపుకు చెందిన వారు ఐదుగురు ఉన్నారు. వీరంతా పాక్ కేంద్రంగా పనిచేస్తున్న ఆయా ఉగ్రవాద సంస్థల్లో అత్యంత ఉన్నత స్థాయి వ్యక్తులని, ఆ సంస్థల చీఫ్ ల బందువులని చెబుతున్నారు.

తాజాగా బయటకు వచ్చిన పేర్లలో... జైషే చీఫ్ మసూద్ అజార్ పెద్ద బావమరిది, బహావల్ పూర్ లోని మర్కజ్ సుభాన్ అల్లా ఆధిపతి హాఫీజ్ మహ్మద్ జమీల్ కూడా ఉన్నాడు. యువతను తీవ్రవాదం వైపు నడిపించడంలో ఇతడు ప్రసిద్ధి చెందాడు. ఇక లష్కరే అగ్ర కమాండర్ ముదస్సర్ ఖదియాన్ ఖాస్ అంత్యక్రియలో పాక్ సైన్యం గౌరవ వందనం సమర్పించింది.




**ఐదుగురు ఉగ్రవాదుల పేర్లు ఈ విధంగా ఉన్నాయి!:**

1. ముదస్సర్ ఖధియాం ఖాస్ (లస్కరే తోయిబా అగ్ర కమాండర్)
2. హాఫీజ్ మహ్మద్ జమీల్ (జైషే మహ్మద్ మసూద్ అజర్ పెద్ద బావమరిది)
3. మహ్మద్ యూస్ అజార్ (ఐసీ-814 హైజాక్ కేసులో వాంటెడ్.. జైషే మహ్మద్ అజర్ మరో బావమరిది)
4. ఖలీద్ అలియాస్ అబు అకాసా (లష్కరే తోయిబాకు చెందినవాడు.. జమ్మూకశ్మీర్ లో పలు ఉగ్రదాడుల్లో పాల్గొన్నాడు)
5. మహ్మద్ హాసన్ ఖాన్ (జైషే మహ్మద్ కు చెందిన ఉగ్రవాది)

# బీజేపీ డర్టీ పాలిటిక్స్ చేస్తోంది.. ప్రకాశ్ రాజ్ సంచలన ఆరోపణలు!




**హైదరాబాద్ పెన్ పవర్:** రాజకీయాల్లోకి సినీ నటుల రాక కొత్తేమీ కాదు. అయితే, తమదైన శైలిలో రాజకీయ విమర్శలు చేస్తూ తరచూ వార్తల్లో ఉంటుంటారు నటుడు ప్రకాశ్ రాజ్. తాజాగా, ఆయన బీజేపీ మీద తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన ఉగ్రదాడులను ప్రస్తావిస్తూ మోదీ ప్రభుత్వం చేతలతో సమాధానం చెబుతోందని బీజేపీ విడుదల చేసిన వీడియోను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఇది డర్టీయెస్ట్ పాలిటిక్స్ అంటూ బీజేపీ మీద మండిపడ్డారు. ప్రకాశ్ రాజ్ చేసిన ఈ వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

ఇంతకీ ఆయన చేసిన ఆరోపణలు ఏమిటి? ఎందుకంత ఆగ్రహం వ్యక్తం చేశారు? ఈ వార్తలో చూద్దాం.

భారతీయ జనతా పార్టీ (%దీజీూ%) "డర్టీ పాలిటిక్స్" చేస్తోందని ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన ఉగ్రవాద దాడులను ఉటంకిస్తూ, నరేంద్ర మోదీ ప్రభుత్వం మాటలతో కాకుండా చేతలతో సమాధానం ఇస్తోందని బీజేపీ విడుదల చేసిన వీడియోను

ఆయన తప్పుబట్టారు."ఆర్మీ పోరాడుతోంది... ప్రజలు రక్తమోడుతున్నారు... దేశంలోనే అతిపెద్ద పార్టీ మాత్రం డర్టీ పాలిటిక్స్ చేస్తోంది. మీకు సిగ్గుగా లేదా?" అని ప్రకాశ్ రాజ్ బీజేపీని సూటిగా ప్రశ్నించారు. సైనికులు దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెడుతుంటే, బీజేపీ మాత్రం రాజకీయ లబ్ధి కోసం దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలకు బీజేపీ నేతలు ఇంకా స్పందించలేదు. అయితే, ఆయన చేసిన ఆరోపణలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి.కొందరు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలను సమర్థిస్తుండగా, మరికొందరు ఆయన వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. ప్రకాశ్ రాజ్ గతంలో కూడా పలు సందర్భాల్లో బీజేపీ విధానాలను విమర్శించారు. ఆయన వ్యాఖ్యలు తరచూ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారుతుంటాయి. ప్రస్తుతం బీహార్ రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం నెలకొన్న నేపథ్యంలో.. ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఎలా స్పందిస్తుందో చూడాలి.

# ఆయుధాలతో కంటే అబద్దాలతో యుద్ధం చేస్తున్న పాక్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఒళ్లంతా కుట్రలు.. కుతంత్రాలు.. భారత్ మీద అనుక్షణం విషం చిమ్మే పాకిస్తాన్ తాజాగా నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో తన ద్వేషాన్ని మరింత పెంచుకుంటోంది. అధర్మ యుద్ధం చేస్తోంది. ఆయుధాలతో యుద్ధాన్ని వదిలేసిన పాకిస్తాన్.. దానికి మించి అబద్ధాల్ని ప్రచారం చేసే యుద్ధాన్ని చేస్తోంది. ఇప్పుడున్న సోషల్ మీడియా కాలంలో నిజాల కంటే అబద్ధాలు అత్యంత వేగంగా ప్రపంచాన్నిచుట్టి వస్తున్న వేళ..దాన్నే యుద్ధ ఆయుధంగా వాడుతోంది.తాను చెప్పాలనుకున్న అబద్ధాల్ని తనతో పాటు.. తన మిత్రుల సాయాన్ని కోరి.. వారితో లోకం మొత్తానికి తప్పుడు ప్రచారం జరిగేలా ప్లాన్ చేసిందని చెప్పాలి. ఇలా చేస్తున్న ప్రచారాన్ని కాస్త ఆలస్యంగా గుర్తించింది భారత్. ఉద్రిక్తతల వేళ.. పాక్ చేసే తప్పుడు ప్రచారంతో పాటు.. ఆ దేశానికి మద్దతు ఇచ్చే మిత్రదేశాల సాయం తీసుకొని తాను క్రియేట్ చేసిన తప్పుడు ప్రచారాన్ని ప్రపంచం నమ్మేలా చేస్తోంది.భారత అమ్ములపొదిలో అత్యంత శక్తివంతమైన గగనతల రక్షణ వ్యవస్థ ఎస్ 400 ను పాకిస్తాన్ ఒక క్షిపణితో కూల్చేసినట్లుగా జరుగుతున్న ప్రచారం ఈ కోవకు చెందినదే. ఎస్ 400 రాడార్ రేంజ్ దాదాపు 600 కి.మీ.గా చెబుతారు. అలాంటి పవర్ ఫుల్ క్షిపణి రక్షణ వ్యవస్థను పాక్ కు చెందిన జేఎఫ్ 17 వార్ ఫ్లైట్ ఒక క్షిపణితో కూల్చేసినట్లుగా పాక్ కు చెందిన పీటీవీ కథనం రాస్తే.. దాన్ని చైనా ప్రభుత్వ రంగానికి చెందిన షినువా మీడియా సంస్థ ప్రచారంలోకి తీసుకొచ్చింది. ఆ వెంటనే దీన్ని చైనాకు చెందిన దిగ్గజ మీడియా సంస్థ గ్లోబల్ టైమ్స్ అందుకుంటే.. దాని నుంచి పాక్ కు మరో స్నేహితుడైన అజర్ బైజన్ కు చెందిన మరో మీడియా సంస్థ ఆన్ లైన్ లో పెట్టటంతో ఇది కాస్తా వైరల్ గా మారింది. ఇప్పుడు ఈ అసత్య ప్రచారం నిజంలా ప్రచారం సాగుతోంది. దీంతో.. ఈ విష ప్రచారంపై భారత మిలటరీ విభాగం స్పందించింది. హైపర్ సోనిక్ క్షిపణితో ఎఫ్400ను ధ్వంసం చేసినట్లుగా చేస్తున్న ప్రచారం తప్పుగా తేల్చింది.ఇదే కాదు.. ఇలాంటి బోలెడన్ని తప్పుడు ప్రచారాల్ని పాక్ మొదలు పెట్టింది. శనివారం పాక్ కు చెందిన స్ట్రాటజిక్ ఎనలిస్ట్ అని చెప్పుకునే కమర్ చీమా అనే వ్యక్తి గ్లోబల్ డిఫెన్స్ ఇన్ సైట్ అనే హ్యాండిల్ ద్వారా అసత్య ప్రచారాల్ని చేస్తున్నాడు. పాక్ సైబర్ సైన్యం చేసిన దాడిలో భారత పవర్ గ్రిడ్ దాదాపు 70శాతం నిర్వీర్యమైనట్లుగా పేర్కొంటూ ఒక తప్పుడు కథనాన్ని అల్లారు. దీంతో రంగంలోకి దిగిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో.. దీన్ని ఫ్యాక్ట్ చెక్ చేసి.. అదంతా శుద్ధ తప్పుగా స్పష్టం చేసింది.ఇవే కాదు.. భారత్ లో ఆహార ధాన్యాల కొరత ఉందని.. గుజరాత్ పోర్టుపై దాడి.. భారత సైనికులు మరణించినట్లుగా.. జలంధర్ లో డ్రోన్ దాడిలో భారీగా దెబ్బ తిన్నట్లు.. జమ్ముకశ్మీర్ ఎయిర్ బేస్ మీద పాక్ దాడులు జరిపినట్లుగా.. ఇలా ఎంత అవకాశం ఉంటే అంతలా తప్పుడు ప్రచారాలు చేస్తూ.. అబద్ధాల్ని నిజాలుగా ప్రచారం చేసేందుకు పాక్ అండ్ కో ప్రయత్నిస్తోంది. దీనికి పీఐబీ (ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో) ఫ్యాక్ట్ చెక్ తో ఎప్పటికప్పుడు కౌంటర్ ఇస్తూ.. వారి ఫేక్ ప్రచార యుద్ధాన్ని సమర్థంగా ఎదుర్కొంటున్న పరిస్థితి.

# ఆచితూచి దెబ్బ..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏం చేసినా చేతికి మట్టి అంటకుండా చేసుకుంటారు. ప్రత్యర్థికి సానుభూతి కంటే తనపై వ్యతిరేకత రాకుండా చూసుకోవడంలో చంద్రబాబును మించిన వారు లేరు. జగన్ తరహాలో దూకుడుగా వ్యవహరించరు. అందుకే జగన్ అరెస్ట్ చేయాలని టీడీపీ సోషల్ మీడియాలో హోరెత్తిపోతున్నప్పటికీ తాను మాత్రం చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరిస్తూ కార్యకర్తలకు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సమయంలో తనను యాభై రెండు రోజుల పాటు రాజమండ్రి జైలులో వేసిన జగన్ ను క్షమించి చంద్రబాబు వదిలేస్తారని అనుకోవడం కూడా అవివేకమే అవుతుందిఅయితే రాష్ట్ర ప్రభుత్వం అరెస్ట్ చేసినా, ఏ కేసు నమోదు చేసినా అది జగన్ కు ప్లస్ గా మారి వచ్చే ఎన్నికల్లో తమకు నష్టం చేకూరుస్తుందని నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు తెలియంది కాదు. అందుకే రాష్ట్ర పరిధిలో కాకుండా కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నట్లే కనపడుతుంది. జగన్ కు ప్రధానంగా మద్యం కుంభకోణం మెడకు చుట్టుకునేలా ఉంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. ఈ టీం మద్యం కుంభకోణంలో కీలక సూత్రధారులను ఇప్పటికే అరెస్ట్ చేసింది. రాజ్ కసిరెడ్డితో పాటు చాణక్య, దిలీప్ ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. అయితే తాజాగా ఈ మద్యం కుంభకోణం కేసులో ఈడీ ఎంటర్ కావడమే ఇప్పుడు ట్విస్ట్కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ ఈడీ మద్యం కుంభకోణానికి సంబంధించిన వివరాలను అందించాలని స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను కోరినట్లు తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేలాది కోట్ల రూపాయలు చేతులు మారాయని, మనీలాండరింగ్ కూడా పెద్దయెత్తున జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ విచారణకు సిద్ధమయింది. అంటే ఒక రకంగా కేంద్ర ప్రభుత్వం నుంచి జగన్ కు స్పష్టమైన సంకేతాలు అందినట్లే అనుకోవాలి. మనీలాండ్ రింగ్ చట్టకింద ఈకేసును టేకప్ చేసిన ఈడీ కేసు నమోదు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈడీ ఊరికే వచ్చి విచారణ చేస్తుందని అనుకోవడానికి వీలులేదు. దీని వెనక చంద్రబాబు నాయుడు ఉన్నారని వైసీపీ నేతలు ఇప్పటికే ఆరోపణలు చేస్తున్నారు.

# 'సౌత్ కాండిడేట్లు వద్దు'..సొంత గడ్డపై వివక్ష.. ముంబై సంస్థ దుర్బుద్ధికి నిదర్శనం!




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశం కోసం సైనికులు సరిహద్దుల్లో ప్రాణాలొడ్డి పోరాడుతుంటే.. సొంత గడ్డపై ప్రాంతీయ విద్వేషాలు మొదలయ్యాయి. ముంబైకి చెందిన ఒక సంస్థ ఉద్యోగ ప్రకటనలో చేసిన పని తీవ్ర దుమారం రేపుతోంది. 'సౌత్ కాండిడేట్లు వద్దు' అంటూ బహిరంగంగా చెప్పడానికి ఆ సంస్థకు ఎంత ధైర్యం? కేవలం పురుష టెక్కీల కోసమే ఈ ఉద్యోగం అంటూ చేసిన ప్రకటన ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆగ్రహానికి కారణమైంది. ఇంతకీ ఆ సంస్థ ఏం చేసిందో వివరంగా తెలుసుకుందాం. ముంబైకి చెందిన ఒక సంస్థ విఖ్రోలి ప్రాంతంలోని టెక్నికల్ ఉద్యోగం కోసం ప్రకటన రిలీజ్ చేసింది. అందులో దరఖాస్తుదారులు రెండు మూడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని, వెంటనే విధుల్లో చేరడానికి సిద్ధంగా ఉండాలని, తప్పనిసరిగా ఆఫీసులో పనిచేయాలని పేర్కొంది. సెలక్షన్ ప్రాసెస్ లో వర్చువల్ ఇంటర్వ్యూ తర్వాత పర్సనల్ ఇంటర్వ్యూ కూడా ఉంటుందని కూడా తెలిపింది. డేటాబేస్ నిర్వహణ, బ్యాకప్ రికవరీ, విపత్తు నిర్వహణ వ్యూహాలు వంటి నిర్దిష్ట నైపుణ్యాలు కలిగిన అభ్యర్థులను ఆ సంస్థ కోరుతోంది. అయితే, అందరినీ ఆగ్రహానికి గురిచేసిన విషయం ఏమిటంటే.. ప్రాంతం ఆధారంగా చూపిన వివక్ష.. మన భారతీయ సైన్యం సరిహద్దుల్లో శత్రువులతో పోరాడుతుంటే, సొంత దేశంలోనే ఉత్తర, దక్షిణ ప్రాంతాల పేరుతో వివక్ష చూపడం అత్యంత బాధాకరం. ఈ ఉద్యోగ ప్రకటన స్క్రీన్ షాట్లు, ఒక అభ్యర్థి తీవ్రమైన స్పందన వెంటనే ఆన్‌లైన్‌లో వైరల్ అయ్యాయి. దక్షిణ భారతీయులు ఇతరులను మరింత ఆదరిస్తారని, అవమానం ఎదురైనా మర్యాదగా ఉంటారని ఆ అభ్యర్థి సంస్థ ప్రాంతీయ దురభిమానాన్ని తీవ్రంగా విమర్శించాడు. ఈ పరిస్థితి ఆఫీసుల్లో వివక్ష, నియామకాల్లో ప్రాంతీయ దురభిమానం గురించిన చర్చను మళ్లీ తెర మీదకు తెచ్చింది.

# లోన్ డబ్బులు 11 రోజులు.. ఆయుధ నిల్వలు 12 రోజులు!




**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ఎగ్జిక్యూటివ్ బోర్డు.. పాకిస్థాన్ కు గుడ్ న్యూస్ చెప్పిన సంగతి తెలిసిందే. దీనిపై జమ్మూకశ్మీర్ సహా పలువురు భారతీయులు మండి పడుతున్నారు. ఈ సమయంలో ఐఎంఎఫ్ బోర్డు పాకిస్థాన్ కు చెందిన రెండు ఆర్థిక నిర్ణయాలను ఆమోదించింది. ఫలితంగా.. సుమారు 2.4 బిలియన్ డాలర్లు పంపిణీ చేసింది. అవును.. పాకిస్థాన్ కు ఆర్థిక సంస్కరణ, క్లైమేట్ రెసిస్టెన్స్ కార్యక్రమాల కింద సుమారు 2.4 బిలియన్ డాలర్లను పంపిణీ చేసింది ఐఎంఎఫ్! మే9న జరిగిన ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశం తర్వాత.. ఎక్స్ టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ ద్వారా మద్దతు ఇవ్వడానికి పాకిస్థాన్ ఆర్థిక సంస్కరణ యొక్క మొదటి సమీక్షను పూర్తిచేసినట్లు ఐఎంఎఫ్ తెలిపింది దీని ద్వారానే ఆ దేశానికి సుమారు ఒక బిలియన్ డాలర్ల తక్షణ చెల్లింపు సాధ్యమవుతుందని వెల్లడించింది. ఇక రెసిలెన్స్ అండ్ సస్టైనబిలిటీ ఫెసిలిటీ కింద ఒక ఏర్పాటు కోసం పాకిస్థాన్ చేసిన అభ్యర్థనను ఆమోదించిన ఐఎంఎఫ్ బోర్డు.. దీని ద్వారా %వి%1.4 డాలర్లు ఇస్తుంది. ఇలా మొత్తం సుమారు 2.4 బిలియన్ డాలర్లు పాకిస్థాన్ కు చేరుకుంటాయని వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే ఆన్ లైన్ వేదికగా సెటైర్లు మొదలయ్యాయి. ఈ సందర్భంగా పాక్ ఖర్చులు.. ఈ అప్పుల లెక్కలు వివరిస్తున్నారు. ఇందులో భాగంగా... పాక్ వారానికి చేసే ఖర్చు 1.35 బిలియన్ డాలర్లు అయితే... ఐఎంఎఫ్ ఇచ్చిన అప్పు 2.4 బిలియన్ డాలర్లు అని చెబుతున్నారు. అంటే... తాజా లోన్ పాకిస్థాన్ కు 11 రోజులకు సరిపోతుందని నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. మరోపక్క... ప్రస్తుతం పాకిస్థాన్ వద్ద ఉన్న మందుగుండు, యుద్ధానికి సరిపోయే నిల్వలు కేవలం 12 రోజులకు మాత్రమే సరిపోతాయనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. దీంతో.. రెండు వారాల్లోపు అన్ని రకాలుగానూ పాక్ చతికిలపడిపోవడం ఖాయమని అంటున్నారు!

# 'సైరన్ల' విషయంలో మీడియా ఛానెళ్లకు కేంద్రం కీలక అడ్వైజరీ!



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం భారత్ %-% పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో కేంద్రం పలు సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేస్తుంది. ఇందులో భాగంగా... జాతీయ భద్రత దృష్ట్యా పాకిస్థాన్ కు చెందిన అన్ని సినిమాలు, పాటలు, వెబ్ సిరీస్ లు, పాడ్ కాస్ట్ లను తక్షణమే తొలగించాల్సి ఉంటుందని ఐ%డ%బీ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న నేపథ్యంలో.. పాక్ నుంచి వచ్చే అన్ని కంటెంట్ లను నిలిపివేయాలని, ఇప్పటికే ఉన్నవాటిని తొలగించాలని ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్, స్ట్రీమర్ లను ఆదేశించింది. ఇదే సమయంలో సోషల్ మీడియా పోస్టుల విషయలోనూ అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. ఈ నేపథ్యంలో తాజాగా న్యూస్ ఛానల్స్ కు అడ్వైజరీ జారీ చేసింది.అవును... భారత్-పాక్ ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడం, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న వేళ పౌరులను అప్రమత్తం చేయడానికి వినియోగించే సైరన్ లను వార్తా కార్యక్రమాల్లో ఉపయోగించొద్దని మీడియా ఛానెళ్లకు కేంద్రం సూచించింది. కేవలం మాక్ డ్రిల్ ల సమయంలో పౌరులకు అవగాహన కోసమే వినియోగించాలని పేర్కొంటూ అడ్వైజరీ జారీ చేసింది.ఇలా అస్తమానం ఈ శబ్దాలు వినిపిస్తే ప్రజల్లో గందరగోళానికి దారితీస్తాయని.. నిజంగా అత్యవసర సమయాల్లో వీటిని వినియోగించినప్పుడు పౌరులు వీటిని తేలికగా తీసుకునే ప్రమాదం ఉందని ప్రభుత్వం పేర్కొంది. దీనికి సంబంధించి కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ ఆఫ్ ఫైర్ సర్వీస్, సివిల్ డిఫెన్స్ అండ్ హోంగార్డ్స్ విభాగాలు అడ్వైజరీ జారీ చేశాయి.

## కింగ్ మనసు మార్చుకుంటాడా..? కోహ్లీని రిక్వెస్ట్ చేస్తున్న బీసీసీఐ.. ఆ రోజే రిటైర్మెంట్‌పై తుది నిర్ణయం



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించబోతున్నాడనే నిర్ణయం సంచలనంగా మారింది. వస్తున్న రిపోర్ట్స్ ప్రకారం కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు గుడ్ బై చెప్పాలనే తన ఆలోచనని బీసీసీఐకి తెలియజేసాడట. టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ కావాలనే తన ఉద్దేశ్యాన్ని తెలియజేసిన కోహ్లీ.. ఇకపై 2027 వన్డే వరల్డ్ కప్ పై దృష్టి పెట్టాలనుకున్నట్టు సమాచారం. ఈ విషయంపై కోహ్లీ ఇప్పటివరకు ఎలాంటియూ అధికారిక ప్రకటన చేయకపోయినా ఫ్యాన్స్ మాత్రమే ఆందోళనకు గురవుతున్నారు. వస్తున్న సమాచార ప్రకారం కోహ్లీని వదులుకోవడానికి బీసీసీఐ ఇష్టపడట్లేదు. కోహ్లీ అనుభవం జట్టుకు ఉపయోగపడాలని.. అతడు మరి కొన్నేళ్ల పాటు టెస్ట్ ఫార్మాట్ లో కొనసాగాలని రిక్వెస్ట్ చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. కోహ్లీ తన మనసు మార్చుకుంటాడని బీసీసీఐ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. "కోహ్లీ ఇప్పటికీ చాలా ఫిట్‌గా ఉన్నాడు. అతనిలో పరుగులు చేయాలనే తపన ఇంకా అలాగే ఉంది. డ్రెస్సింగ్ రూమ్‌లో అతని ఉనికి మొత్తం జట్టును ఉత్సాహపరుస్తుంది" అని ఒక బీసీసీఐ అధికారి అన్నట్టు సమాచారం. తుది నిర్ణయం తీసుకునే ముందు అతను కొంత సమయం తీసుకోవాల్సిందిగా సూచించామని బీసీసీఐ అధికారి తెలిపినట్టు రిపోర్ట్స్ చెబుతున్నాయి. ఇంగ్లాండ్ తో జూన్ 20 నుంచి 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ప్రారంభమవుతుంది. ఈ సిరీస్ కు ముందే రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించి షాక్ కు గురి చేశాడు. మే 23 న సెలక్షన్ కమిటీ ఇంగ్లాండ్ కు వెళ్లబోయే భారత టెస్ట్ జట్టును ప్రకటించనుంది. రానున్న 10 రోజుల్లో కోహ్లీ టెస్ట్ క్రికెట్ పై ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడో ఆసక్తికరంగా మారింది. ఒకవేళ ఇంగ్లాండ్ పర్యటనకు ముందే కోహ్లీ కూడా రిటైర్ అయితే.. భారత టెస్ట్ జట్టుకు బ్యాటింగ్ విభాగంలో అంత సీనియర్లు లేకపోవడం భారత్ కు పెద్ద సవాల్. అప్పుడు యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, శుభ్‌మాన్ గిల్ వంటి ఆటగాళ్లపై టీమిండియా ఆధారపడి ఉండాల్సి వస్తుంది.

టెస్ట్ కెరీర్ లో విరాట్ కోహ్లీ గత రెండేళ్లుగా ఘోరంగా విఫలమవుతున్నాడు. ముఖ్యంగా స్వదేశంలో స్పిన్ ధాటికి కుదేలవుతున్నాడు. చివరి రెండేళ్లలో కోహ్లీ యావరేజ్ 30 కంటే తక్కువగా ఉండడం ఆందోళన కలిగించే విషయం. పేలవ ఫామ్ తో తన టెస్ట్ యావరేజ్ 54 నుంచి 47 కి పడిపోయింది. ఫామ్ లేని కారణంగా కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకున్నట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు 123 టెస్టుల్లో 210 ఇన్నింగ్స్ లు ఆడిన కోహ్లీ.. 46.85 యావరేజ్ తో 9230 పరుగులు చేశాడు. వీటిలో 30 సెంచరీలతో పాటు 51 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

## ఆ ఒక్క ఘనత అందుకుంటేనే లెజెండ్: టెస్ట్ రిటైర్మెంట్ ప్రకటిస్తే కోహ్లీ దిగ్గజానికి అర్హుడు కాదా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ ప్రస్తానం వస్తే విరాట్ కోహ్లీ ముందు వరుసలో ఉంటాడు. అతను క్రికెట్ లో సాధించిన ఘనతలే అందుకు నిదర్శనం. ఫార్మాట్ ఏదైనా నిలకడగా రాణించడం కోహ్లీ ప్రత్యేకత. ఫార్మాట్ కు తగ్గట్టు తన టేక్నిక్ మార్చుకుంటూ పరుగుల వరద పారించడం కోహ్లీకి వెన్నతో పెట్టిన విద్య. వన్డే, టీ20 ఫార్మాట్ లో లెక్కకలేనన్ని రికార్డులు తన ఖాతాలో వేసుకున్న విరాట్.. టెస్ట్ క్రికెట్ లో కాస్త వెనక పడ్డట్టే కనిపిస్తోంది. వైట్ బాల్ క్రికెట్ లో కోహ్లీ దిగ్గజ హోదా పొందిన టెస్ట్ క్రికెట్ లో మాత్రమే ఇంకా ఆ స్థాయికి చేరుకోలేదని తెలుస్తోంది.

విరాట్ టెస్టుల్లో ఇంకా 10000 పరుగులు చేయకపోవడమే దానికి కారణం. టెస్ట్ ఫార్మాట్ లో ఇప్పటివరకు 123 టెస్టుల్లో 210 ఇన్నింగ్స్ లు ఆడిన కోహ్లీ.. 46.85 యావరేజ్ తో 9230 పరుగులు చేశాడు. వీటిలో 30 సెంచరీలతో పాటు 51 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కింగ్ మరో 770 పరుగులు చేస్తే టెస్ట్ క్రికెట్ లో 10 వేల పరుగుల క్లబ్ లోకి చేరతాడు. కానీ ప్రస్తుతం కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాలనుకున్నటుగా బీసీసీఐకి చెప్పినట్టు సమాచారం. అదే జరిగితే టెస్టుల్లో 10 వేల పరుగుల అరుదైన ఘనతను కోల్పోతాడు. అప్పుడు కోహ్లీని కొంతమంది హేటర్స్ లెజెండ్ కాదని విమర్శలు చేసినా ఆశ్చర్యం లేదు. 2017 వరకు కోహ్లీ టెస్ట్ కెరీర్ టాప్ లో ఉంది. దాదాపు 55 యావరేజ్ తో టెస్ట్ క్రికెట్ చరిత్రలో వన్ ఆఫ్ ది బెస్ట్ బ్యాటర్ గా పేరు తెచ్చుకున్నాడు. అయితే 2020 తర్వాత టెస్ట్ క్రికెట్ లో కోహ్లీ ఆట మందగించింది. ఒకటి రెండు అడపా దడపా ఇన్నింగ్స్ లు మినహాయిస్తే కోహ్లీ స్థాయి ఇన్నింగ్స్ ల కోసం ఫ్యాన్స్ చాలా కాలమే ఎదురు చూశారు. ఒక మంచి ఇన్నింగ్స్ ఆడిన తర్వాత అతని నుంచి మరో గొప్ప ఇన్నింగ్స్ రావడానికి చాలా సమయం పడుతుంది. అలవోకగా సెంచరీ బాదే కోహ్లీ.. హాఫ్ సెంచరీ చేయడానికి ఇబ్బందిపడుతున్నాడు. విరాట్ తన టెస్ట్ క్రికెట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని ఇంగ్లాండ్ సిరీస్ లో ఆడాలని బీసీసీఐతో పాటు యావత్ దేశం కోరుకుంటుంది. ఇంగ్లాండ్ తో జూన్ 20 నుంచి టీమిండియా 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో తలపడనుంది. ఈ మెగా సిరీస్ కు ముందు కోహ్లీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడో చూడాలి.

## ఐపీఎల్ సస్పెన్షన్ కారణంగా బీసీసీఐకి భారీ నష్టం.. ఒక్క మ్యాచ్‌కు ఏకంగా రూ. 125 కోట్లు..




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ మధ్యలో నిలిపివేయడం భారత క్రికెట్ నియంత్రణ మండలికి పెద్ద నష్టంగా మారనుంది. ప్రస్తుతానికి వారం రోజులు ఈ మెగా లీగ్ ను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. సస్పెన్షన్ మధ్య ప్రధాన వాటాదారులు, ఫ్రాంచైజ్ యజమానులు, ఆటగాళ్ళు మాత్రమే కాకుండా.. హెూస్ట్ ప్రసారకులు, స్పాన్సర్లు, ఇతరులు కూడా భారీ నష్టాన్ని చవిచూస్తారు. రద్దు చేయబడిన ప్రతి మ్యాచ్ వల్ల రూ.100 నుండి రూ. 125 కోట్ల వరకు ఆర్థిక నష్టాలు సంభవిస్తాయని అంచనా వేయబడింది. బీమా క్లెయిమ్‌ల తర్వాత కూడా రూ. 50 నుంచి 60 కోట్ల నష్టం వాటిల్లే అవకాశం ఉంది. పరిస్థితి తీవ్రమై టోర్నమెంట్ యొక్క మిగిలిన భాగాన్ని పూర్తిగా రద్దు చేస్తే.. హెూస్ట్ ప్రసారకులు వారు ఊహించిన రూ. 5,500 కోట్ల ప్రకటన ఆదాయంలో దాదాపు మూడో వంతును కోల్పోయే అవకాశం ఉంది. ప్లేఆఫ్ టికెట్ ఆదాయాలు ఐపీఎల్, బీసీసీఐ లకు వెళ్తుండగా మిగిలిన ఏడు హెూమ్ లీగ్ మ్యాచ్‌ల నుండి వచ్చే టికెట్ల డబ్బులు ఆతిథ్య ఫ్రాంచైజీలకు కీలకమైన ఆదాయ వనరు. ఉదాహరణకు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వారి హెూమ్ గ్రౌండ్ లో ఇంకా రెండు మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. ఆర్సీబీ మ్యాచ్ లకు హై డిమాండ్ ఉండడంతో ఆ ఫ్రాంచైజీ భారీగా నష్టపోనున్నారు. మార్చి 22 నుంచి ఈ నెల 25 వరకు షెడ్యూల్ చేసిన ఐపీఎల్18వ సీజన్‌లో ఇంకా 16 మ్యాచ్‌లు మిగిలున్నాయి. ఇందులో 12 లీగ్ మ్యాచ్‌లు కాగా.. నాలుగు ప్లేఆఫ్స్ దశవి. గురువారం పంజాబ్ కింగ్స్%–%ఢిల్లీ క్యాపిటల్స్ పోరుమధ్యలోనే నిలిపివేసినా.. ఇరు జట్లకూ పాయింట్లు కేటాయించలేదు. ఈ నేపథ్యంలో ఈ మ్యాచ్‌ను తిరిగి నిర్వహిస్తారా? లేదా ఇరు జట్లకూ చెరో పాయింట కేటాయిస్తారా? అన్నది తేలాల్సి ఉంది.

ఇండియా, పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణ నేపథ్యంలో మెగా లీగ్‌ను వారం రోజుల పాటు నిలిపివేస్తున్నట్టు బీసీసీఐ శుక్రవారం(మే 8) ప్రకటించింది. గురువారం ధర్మశాలలో పంజాబ్ కింగ్స్%–%ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ అర్ధంతరంగా నిలిపివేయడంతో మెగా లీగ్ కొనసాగడంపై అనుమానాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో 'ఐపీఎల్2025 మిగిలిన మ్యాచ్‌లను తక్షణమే ఒక వారం పాటు నిలిపివేయాలని బీసీసీఐ నిర్ణయించింది' అని బోర్డు సెక్రటరీ దేవజిత్ సైకియా ఒక ప్రకటనలో తెలిపారు.

# సినిమాలు లేవు కానీ అవి మాత్రం ఫుల్లు..!

బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ టాలెంట్ గురించి తెలిసిందే. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి సూపర్ స్టార్ మహేష్ 1 నేనొక్కడినే సినిమాతో సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చిన కృతి సనన్ అప్పటి నుంచి తన టాలెంట్ చూపిస్తూ వచ్చింది. బాలీవుడ్ లో తనని చూసి హేళన చేసిన వారిని మళ్లీ తన గురించి పొగిడేలా చేసుకుంది అమ్మడు. కృషి, పట్టుదల ఉంది కాబట్టే కృతి సనన్ కెరీర్ అప్ అండ్ డౌన్స్ అన్నిటినీ తట్టుకుంటూ వస్తుంది. ఐతే ఆదిపురుష్ తో పాన్ ఇండియా అటెంప్ట్ చేసినా సరే అది వర్క్ అవుట్ కాలేదు. లాస్ట్ ఇయర్ క్రూ, దూ పట్టి ఇంకా మరో సినిమా చేసింది. ఐతే కృతి సనన్ కెరీర్ ఒకప్పటిలా దూకుడుగా లేదని అర్థమవుతుంది. ప్రస్తుతం అమ్మడు తెర ఇష్క్ మైన్ సినిమా చేస్తుంది. ఆ సినిమా టీజర్ తోనే సినిమాపై ఒక రేంజ్ అంచనాలు పెంచారు. ఐతే సినిమాల విషయాల్లో వెనకపడినా సరే వాణిజ్య ప్రకటనల్లో మాత్రం అమ్మడు దూసుకెళ్తుంది. ముఖ్యంగా ఐపిఎల్ సీజన్ అయ్యే సరికి ఓవర్ ఓవర్ కి మధ్యలో ఏదో ఒక యాడ్ లో కృతి సనన్ కనిపిస్తుంది.ప్రస్తుతం అమ్మడు మోటరోలా తో పాటుగా లెదర్ హ్యాండ్ బ్యాగ్స్ కంపెనీకి బ్రాండింగ్ చేస్తుంది. ఇవి రెండే కాదు మరో బ్రాండ్ కి అంబాసిడర్ గా ఉంటుంది. ఐపీఎల్ సీజన్ లో ఏ భాషలో మ్యాచ్ చూసినా అందరికీ కృతి సనన్ యాడ్ మాత్రం దర్శనమిచ్చింది. కృతి సనన్ కూడా సినిమాల గ్యాప్ లో ఇలా తనకు ఇష్టమైన మోడలింగ్ చేయడాన్ని ఎంజాయ్ చేస్తుంది.కెరీర్ విషయంలో పెద్దగా పట్టింపులు ఏమి లేనట్టు కనిపిస్తున్న కృతి సనన్ తన దాకా వచ్చిన ఏ అవకాశాన్ని వదలకూడదని ఫిక్స్ అయ్యింది. తెలుగులో కెరీర్ మొదట్లోనే 1 నేనొక్కడినే, దోచెయ్ సినిమాలు చేసిన కృతి సనన్ మళ్లీ ఇటు వైపు రావాలన్న ఆలోచన లేదన్నట్టుగా కనిపిస్తుంది. కృతి సనన్ సినిమాలు ఎలా ఉన్నా యాడ్స్ లో ఆమె ఆడియన్స్ ని అలరిస్తుంది. ఐతే యాడ్స్ ఎన్ని చేసినా సినిమాల రేంజ్ సినిమాలే కాబట్టి కృతి సనన్ మళ్లీ తెర మీద మంచి పాత్రల్లో ప్రేక్షకులను అలరించాలని కోరుతున్నారు ఆమె ఫ్యాన్స్.



**మృదువైన పింక్ చీరలో మనోహరమైన చిరునవ్వుతో వాణి భోజన్**





**సోనాక్షి సిన్హా హృదయాలను గెలుచుకున్న టైమ్‌లెస్ రెడ్ శారీ లుక్**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com